

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 06, జూన్ 2025 | 16 పేజీలు




# అగ్రనేతలే టార్గెట్

- ఒక్కొక్కరుగా నేలకొరుగుతున్న కేంద్ర కమిటీ సభ్యులు
- ఉధృతమవుతున్న ఆపరేషన్ కగార్
- నేషనల్ పార్క్ ఏరియా ఎన్ కౌంటర్
- మావోయిస్టు అగ్రనేత సుధాకర్ (నార్ సింహాచలం ) మృతి
- ధృవీకరించిన బస్తర్ ఐజి సుందర్ రాజ్

16లో

హుజూరాబాద్ (జమ్మికుంట ఆర్సీ), జూన్ 5 ( ప్రభాతవార్త ) : ఆపరేషన్ కగార్‌ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉధృతం చేసాయి. 2026 మార్చి 31 మావోయిస్టుల అంతమే లక్ష్యంగా చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అడుగుజాడల్లో భద్రతా బలగాలు అడవులను జల్లెడ పడుతున్నాయి. ఈ క్రమంలో వరుస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి. గడిచిన ఎడాదిన్న కాలంలో జరిగిన ఎన్ కౌంటర్లలో సుమారు ఐదు వందల మంది వరకు మావోలను మట్టుపెట్టారు. వీరిలో ఏరియా కమిటీ స్థాయి నుండి డివిజన్ కమిటీ దండకారణ్య స్పెషల్ జోనల్ రాష్ట్ర కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారు..







# బాల్యమిత్రుని కూతురు వివాహ వేడుకలో పాల్గొన్న స్నేహితులు

**రాయపర్తి ప్రభాతవార్త జూన్ 5**

సంవత్సరాల బాల్య మిత్రుని కూతురు వివాహ వేడుకలో హాజరై స్నేహితులు నూతన దంపతులను ఆశీర్వదించి అంగరంగ వైభవంగా



జరుపుతూ వివరాల్లోకి వెళ్ళగా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన బాల్యమిత్రుడు గట్టు మల్లు కూతురు నందిని అజయ్ వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన స్నేహితులు ఈ కార్యక్రమంలో గూడ రాజిరెడ్డి లేత ఆకుల శ్రీనివాస్ రెడ్డి ఎండి అక్బర్ ముద్రబోయిన సుధాకర్ సంధి మహేందర్ రెడ్డి పెల్లి మహేందర్ రెడ్డి లేతకుల రవీంద్రనాథ్ రెడ్డి ఐత లక్ష్మణ్ సరికొండ రాజు వెన్నం రాజు చిక్కొండ రవీందర్ జంపాల మధు ఎండి హుస్సేన్ పొనుగోటి శ్రీనివాసరావు పిల్లి సోమేశ్వర్ మైనుద్దీన్ దోమల యాకయ్య మురళి ప్రేమలత రెడ్డి రాజేశ్వరి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి...

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..

### కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ అధికారులు

**ప్రభాతవార్త సుబేదారి :**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టర్ క్యాంపు



కార్యాలయ ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులు మొక్కలు నాటి నీళ్ల పోశారు. కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా మొక్కలు నాటి సంరక్షి ంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జడ్పీ సీఈవో విద్యాలత, జిల్లా అధికారులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ కుమార్, లక్ష్మ్ణ, రమాకాంత్, చంద్రశేఖర్, రవీందర్ సింగ్, కలెక్టరేట్ పాలనాధికారి గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలం శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న..

### కలెక్టర్ ప్రావీణ్య కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ నాయక్

**ప్రభాతవార్త సుబేదారి:**

గురువారం రోజు సాయంత్రం హనుమకొండ జేఎన్ఎస్ హ్యాండ్ బాగ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన వేసవికాలం ముగింపు శిక్షణ శిబిరంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గ్రంథాలయ చైర్మన్ అజిత్ ఖాన్ స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ నాయక్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని క్రీడాకారులు క్రీడా నైపుణ్యాలను పెంచుకొని జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొని హనుమకొండ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు ఈ వేసవి కాలం ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన క్రీడాకారులకు వారి యొక్క తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ అజీజ్ ఖాన్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థిని విద్యార్థులకు మానసిక శారీరక అల్లా దాన్ని ఇస్తాయని క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు అలవాడతాయని స్పోర్ట్స్ కోటాలో నైపుణ్యం ప్రదర్శించినట్లయితే జీవితంలో ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగ్గా ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు క్రీడాభిమానులు వివిధ క్రీడాంశాల యొక్క కోచ్ లు అసోసియేషన్ బాధ్యులు పాల్గొని ఈ ముగింపు కార్యక్రమాన్ని




# ఘనంగా హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జన్మదిన వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు

**ప్రభాతవార్త సుబేదారి:**

గురువారం రోజు సాయంత్రం హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్



జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు అజీజ్ ఖాన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం శాలువాతో సత్కరించి కేక్ కటింగ్ జరిపి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షులు మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శి రడం శ్రీనివాస్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి సీనియర్ క్రీడాకారులు ముత్తయ్య పాల్గొన్నారు

# మెడికవర్ హాస్పిటల్ లో పర్యావరణ దినోత్సవ వేడుకలు

### మొక్కలు నాటిన సూపరింటెండెంట్ డాక్టర్ వినోద్

**వరంగల్ కలెక్టరేట్ జూన్ 5 ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో, ప్రపంచ



పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మెడికవర్ హాస్పిటల్ వరంగల్ లో సూపర్డెంట్ డాక్టర్ వినోద్ ప్రముఖ వైద్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపర్డెంట్ మాట్లా డుతూ... "పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అన్నారు. ఆరోగ్యకరమైన సమాజానికి పచ్చదనం అవసరమని, ప్రతి ఒక్కరు కనీసం ఒక్క మొక్క నాటి దానిని సంరక్షి స్తే భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్, డాక్టర్ షఫీ, డాక్టర్ కార్తిక్ రెడ్డి, డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ దీపక్, డాక్టర్ గిరిష్, డాక్టర్ అముతుల్ హఫ్సా, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సునీల్, డాక్టర్ ప్రదీప్ విట్టా, డాక్టర్ శ్రీజన్, డాక్టర్ ప్రసన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**పరకాల జూన్ 5 (ప్రభాత వార్త)**

పరకాల నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలం లింగమడుగు పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆరె సంక్షేమ సంఘం కమిటీ సభ్యులతో కలిసి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహ దాత దూకిరే హంసరావును ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఆరే సంక్షేమ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. అంతకుముందు డీజే, కోలాటాలతో ర్యాలీని నిర్వహించారు. శివాజీ మహారాజ్ తన పాలనలో హిందూ స్వరాజ్యాన్ని స్థాపించి, మరాఠా ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఒక ఆదర్శవంతమైన పాలకుడిగా, అసమానమైన వ్యూహకర్తగా చిరస్మరణీయుడు అని తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో గొప్ప రాజులలో ఒకరు అని, ఆయన కేవలం యుద్ధతంత్రాలలోనే కాకుండా, పరిపాలనా విధానంలో కూడా గొప్ప సంస్కర్త అన్నారు. శివాజీ ప్రజల పాలకుడిగా వ్యవహరించాడు. పరకాల నియోజకవర్గం లో ఆరే సంక్షేమ భవనానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాడు. వ్యక్తిగత విలాసాలకు దూరంగా ఉంటూ, ప్రజల శ్రేయస్సు కోసమే కృషి చేశారని, సరళమైన, సమర్థవంతమైన పాలన కొనసాగించాడు అన్నారు.

# బావిలో పడి మృతి

**గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త**

మండలంలోని ఉమ్మడి గుండెంగ గ్రామపంచాయతి పరిధిలోని గన్యచకృతండా శివారు తేజ్యాతండాకు చెందిన గుగులోతు స్రవంతి (16) వ్యవసాయబావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు



మందలించిన విషయంలో మనస్తాపానికి గురై ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు.

# గూడూరువాసి గుంటూరులో మృతి

**గూడూరు, జూన్ 5, ప్రభాతవార్త**

గూడూరుకు చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు ఏదుల ఆదినారాయణ అలియాస్ అయిలయ్య (52) ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో గురువారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఓ ప్రైవేటు ఎజెన్సీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్న క్రమంలో ఉద్యోగ రీత్యా గుంటూరుకు వెళ్లిన ఆదినారాయణ అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు తెలిపారు. ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

# ప్లాస్టిక్ అంతం చేద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

### డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్

**ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 5 :**

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా స్థానిక ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడి మాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలని ప్లాస్టిక్ వాడకము తగ్గించడం, పునర్ వినియోగము, ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం మరియు ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణం పై దాని ప్రభావం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ విచ్చేసి మాట్లాడుతూ ప్లాస్టిక్ మహమ్మారిని యంత్రించు కోలేకపోతే భు, జల, వాయు అన్ని రకాల కాలుష్యాలు ఏర్పడి మానవ మనుగడకే పెను ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని, కావున ప్రతి ఒక్కరూ ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ 80 మైక్రాల కన్నా తక్కువ మందంగల బ్యాగులను( కవర్స్ ను ) వాడొద్దని మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను పెంచి పర్యావరణ పరిరక్షి ంచి భావితరాలకు ఒక మంచి వాతావరణాన్ని అందించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భుజంగ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు స్వీకరించి ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంతగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ అంశంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఉద్యమకారిణి డాక్టర్ గిరిజారాణి, బిక్షపతి, అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత, జి శ్రీనివాస్, ఎస్ సంజీవ ,అశోక్, ఎస్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేశవపురం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులు

**రాయపర్తి ప్రభాతవార్త జూన్ 5**

రాయపర్తి మండల కేంద్రంలోని కేశపురం కొలంపల్లి గ్రామాలలో స్థానిక మండల్ రెవిన్యూ ఆఫీసర్ తహసిల్దార్ శ్రీనివాస్ రైతులకు భూతగాదాలు భూమిలో ఎలాంటి మార్పులు చేర్పులు ఉన్న భూభారత్ ద్వారా సవరించుకోవాలని గౌరవనీయులు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారంగా రాష్ట్రంలో మొత్తం అన్ని గ్రామాలలో భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది రైతులు ఎలాంటి సమస్యలు ఉన్నా మీ గ్రామంలో రెవెన్యూ అధికారులకు మీ సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాల్సిందిగా రైతులు ఎట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతున్నారు.

## మహిళలను కుటుంబ పోషకులుగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మహిళలను కుటుంబ పోషకులుగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి గ్రూపుకి కేటాయించిన క్యాంటిన్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆసుపత్రికి వచ్చి వెళ్లే ప్రజల కోసం, రోగుల కోసం ప్రభుత్వ ప్రోత్సహంతోని ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీతోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మహిళా క్యాంటిన్ ప్రారంభించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుదని, మహిళా గ్రూపుల ద్వారా మహిళలకు సేవా చేసే అవకాశం రావడం చాలా గర్వకారణమని, అందరి సహకారంతో ఈ మహిళా క్యాంటిన్ ముందు ముందు కూడా మంచి పురోగతి సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నుగిల్లా మల్లయ్య, భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఉప్పు రాజు, బొంకురి అవినాష్, జెడల సురేందర్, దొడ్డుపల్లి జగదీష్, ఆసుపత్రి జిల్లా సూపరింటెండెంట్ శ్రీధర్, డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆకస్మిక తనిఖీ

సారంగాపూర్ ,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఆయన వీ.శి.సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి పరిశీలించారు.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యసేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయపాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని ఆరా తీశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముందస్తు వర్షాకాలం డెంగ్యూ వైరల్ ఫీవర్లకు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలం చెల్లినటువంటి మెడిసిన్ ఉండకుండా చూసుకోవాలి డాక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలోని వున్న పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు .కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసుధన్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ జైపాల్‌రెడ్డి, వైద్యాధికారి రాధారెడ్డి, మాత సంరక్షణ అధికారి ముసుకు మహిపాల్ రెడ్డి ఆస్పత్రి సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే
# మానవ మనుగడ

ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పర్యావరణాన్ని పరిరక్షి ంచుకోవడం , మొక్కలను పెంచడం ద్వారానే మానవాళి మనుగడ ముడిపడి ఉందని ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరం పునరంకితం అవుదామని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పిలుపునిచ్చారు. స్థానిక జగిత్యాల వైద్య కళాశాల ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో రోజురోజుకు కాలుష్య కారకాల కారణంగా, మొక్కలను నరికి వేయడం ద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరం మొక్కలను నాటి వాటిని పెంచినప్పుడే పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని తెలిపారు. భారతీయతలోనే భూమాతను పూజించడం తులసి ఉసిరి వంటి మొక్కలకు పూజలు చేయడం మన పూర్వీకులు పర్యావరణ పరిరక్షణపై మనకు అందించిన సాంప్రదాయమని వాటిని పరిరక్షి స్తూ ముందు తరాలకు అందించినప్పుడే మానవ మనుగడ సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ కుమార్, మాతా శిశు సంరక్షణ హాస్పిటల్ సూపరిటెండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు , జగిత్యాల ప్రసూతి వైద్యుల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ సి.పద్మిని కుమార్ , వైద్యులు డాక్టర్ శ్రీలత , డాక్టర్ నాగరత్న, డాక్టర్ పద్మారాథోడ్, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి , డాక్టర్ కొంతం ప్రవీణ్, డాక్టర్ అరుణసుమన్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల్లో రోస్టర్ విధానాన్ని అమలు చేయాలి

ఎస్టీ చీఫ్ లైజనింగ్ అధికారి, ఇల్లందు జిఎం వి.కృష్ణయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల్లో రోస్టర్ విధానాన్ని అమలు చేయాలని ఎస్టీ చీఫ్ లైజనింగ్ అధికారి, ఇల్లందు జిఎం వి.కృష్ణయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో ఎస్టీ ఉద్యోగుల పదోన్నతుల్లో రోస్టర్ విధానాన్ని ఆయన రికార్డుల ద్వారా పరిశీలించారు. ఆర్జీ 2 ఏరియా అఫిషియేటింగ్ జిఎం ఏం.రాముడుతో కలిసి అనంతరం సమీక్షి ంచారు. ఎస్టీ ఉద్యోగులకు కేటాయించిన పదవులను వారితోనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఎస్టీ అసోసియేషన్ నాయకులు ఎ.భాస్కర్ రావు, బి.నాగేశ్వర రావు, డి.పంతులు, ఆర్జీ 2 ఏరియా నాయకులు శంకర్ నాయక్, జె.ఉమేష్ రావ్, ఎల్.తిరుపతి, ఆర్జీ 2 అధికారులు డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డివైపిఎం వంశీధర్ తదితరులు పాల్గొన్నారు



## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో భార్య భర్తలు మృతి



సుల్తానాబాద్ ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికుల, బంధువుల కథనం ప్రకారం పాలకుర్తి గ్రామానికి చెందిన భార్యా భర్తలు గుంటుపల్లి అనూష(27) గుంటుపల్లి రాము (29) ఇద్దరు తన కూతురు నాలుగేళ్ల పాపతో బైకుపై బసంత్ నగర్ నుండి బయలుదేరి హుస్నాబాద్ వెళుతుండగా మార్గమధ్యంలోనే సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని సుగులాంపల్లి బస్ స్టాప్ క్రాసింగ్ వద్ద కరీంనగర్ నుండి పెద్దపల్లి కి వెళుతున్న లారీ అతివేగంగా రావడంతో ఓ మహిళను తప్పించబోయి బైక్ పై వెళుతున్న భార్యాభర్తల బైక్ను ఢీకొనడంతో భార్యాభర్తలు ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా చిన్నారి నాలుగేళ్ల పాప కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించి మృతదేహాలను స్థానిక ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి లారీ నడుపుకుంటూ జీవనం సాగిస్తాడు. తల్లిదండ్రుల ఆకస్మిక రోడ్డు ప్రమాదం మరణంతో చిన్నారి నాలుగేళ్ల పాప అనాథగా మిగిలింది. భార్యాభర్తల మృతితో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం బంధువుల ఆర్తనాథాలతో కన్నీటి పర్యవంతమైనది.

### ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని వెల్లుల్ల రోడ్డులో గురువారం రాత్రి ఇసుక ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో మండలంలోని బండలింగాపూర్ గ్రామానికి చెందిన గుగ్గిల్ల రవి కుమార్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే..మెటుపల్లి ఎస్.ఐ కిరణ్ కుమార్ కథనం ప్రకారం..వెల్లుల్ల వైపు నుండి మెటుపల్లి కి వస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టణ శివారులోని వెల్లుల్ల శివాజీ బీడీ కార్యాలయం బ్రిడ్జి వద్ద,బండలింగాపూర్ గ్రామానికి చెందిన గుగ్గిల్ల రాజు పెద్ద కుమారుడు రవికుమార్ మెటుపల్లి నుండి బండలింగాపూర్ వైపు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో.. బైక్ పై ఉన్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించిన పోలీసులు,మృతుడి తండ్రి రాజు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు,మృతదేహాన్ని పంచనామా నిమిత్తం మెట్ పల్లి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు.మృతుడు రవి ఇంటర్మీడియట్ పూర్తి చేసి, రహదారి ప్రమాదంలో చిన్న వయసులో మృతి చెందటంతో ఆసుపత్రి ప్రాంగణంలో బంధువుల రోదనలు మిన్నంటాయి.

## రెండు లారీలు ఢీ

### - డ్రైవర్ దుర్మరణం
### - ఇద్దరికి తీవ్ర గాయాలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామ శివారులోని కాకతీయ కాలువ బ్రిడ్జ్ వద్ద రెండు లారీలు ఎదురెదురుగా ఢీ కొనడంతో ప్రమాదం జరిగి ఓ లారీ డ్రైవర్ దుర్మరణం చెందారు. గురువారం తెల్లవారుజామున వరంగల్ – కరీంనగర్ జాతీయ రహదారిపై రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో లారీ డ్రైవర్ ప్రకాశం జిల్లా టంగుటూరు గ్రామానికి చెందిన దాచేపల్లి కృష్ణ కిషోర్ (44) క్యాబిన్ లో ఇరుక్కొని గంట సేపు నరకయాతన అనుభవించి ఆసుపత్రికి తరలించే లోపు మృతి చెందాడు. గ్రామస్తులు గంటన్నర పాటు తీవ్రంగా శ్రమించి క్యాబిన్ లో ఇరుక్కున్న అతన్ని బయటకు తీసి 108 అంబులెన్స్ దవాఖానకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో డ్రైవర్ మరణించాడు. దీంతో డ్రైవర్ మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గాయపడ్డ లారీ క్లీనర్ మస్తాన్, మరో డ్రైవర్ కు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. అయితే పోలీసులు సకాలంలో స్పందించకపోవడంతోనే లారీ డ్రైవర్ ఎక్కువసేపు క్యాబిన్ లో ఇరుక్కుని ఉండి రక్తస్రావం జరిగి చనిపోయాడని స్థానికులు చర్చించుకుంటున్నారు. కాగా రెండు లారీలు జాతీయ రహదారిపై ప్రమాదం జరగడంతో కరీంనగర్ – వరంగల్ ప్రధాన రహదారిపై గంటకు పైగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు దారి మళ్లించి వాహనాలను సైదాపూర్ బైపాస్ రోడ్డు గుండా తరలించారు.



# మా కే నామ్ పే ఏక్ పేడ్" కార్యక్రమంలో మొక్కలు పెంపకం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏకీన్పూర్ లోని హనుమాన్ దేవాలయ ఆవరణలో భారత ప్రధాని నరేంద్ర మోడి, ఇందురు ఎంపీ ధర్మపురి అరవింద్ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు సూచనలతో పర్యావరణం రక్షణలో భాగంగా "మా కే నామ్ పే ఏక్ పేడ్" కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కో కన్వీనర్ సుధవేణి మహేష్ మాట్లాడుతూ ప్రజలు పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి వార్డు లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడవులు నాశనం చేస్తు, ప్రభుత్వమే జేసీబీ లతో చెట్లను కూల్చుతుందన్నారు. కానీ బీజేపీ అమ్మ పేరు పైన ఒక మొక్క నాటి, పెంచాలని, ప్రకృతిని కాపాడాలని సూచించారు. గ్రామానికి చెందిన ఓ నవ వధువు పర్యావరణ పరిరక్షణకు నేను సైతం అంటూ ఆమె ఒక మొక్క నాటి అక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ ఎర్ర రాజేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎలల నారాయణరెడ్డి, ఉరుమడ్ల చరణ్, ఓం ప్రకాష్,



గిన్నెల శ్రీకాంత్, ఓబీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి కచ్చు రమేష్, అజయ్, జాగిలం శంకర్, శనివారపు గంగరాజు, జాగిలం శేఖర్, లాండేరి అంజయ్య, శనిగరపు రాజేశం, జాగిలం వేణు, జాగిలం భూమయ్య, కచ్చు రమేష్, కచ్చు మల్లయ్య, ఎల్లా గంగారం, ఎల్లా నరసయ్య, శనిగరపు శివరాజం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## సీఐటీయూ లో చేరిన భవన నిర్మాణ కార్మికులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో 40 మంది భవన నిర్మాణ కార్మికులు గురువారం సీఐటీయూ చేరారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు మాట్లాడుతూ అనివార్య కారణాలవల్ల, మే 20న జరగవలసిన దేశవ్యాప్త కార్మిక, ప్రజా సమ్మెను జూలై 9 కి వాయిదా వేయడం జరిగిందన్నారు. జూన్ మొదటి వారం నుండి దేశవ్యాప్త కార్మిక సమ్మె, బీజేపీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ, జరుగుతున్న ఈ దేశవ్యాప్త కార్మిక సమ్మె, అన్ని రకాల కార్మికులను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండ గట్టాలన్నారు. కార్మిక వర్గాన్ని చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, జిల్లా నాయకులు తిరుపతి నాయక్, ఎం.ఎ.చౌదరి, శ్యామ్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపాలిటీ కి ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డు

కోరుట్ల, ప్రభాతవార్త :




..ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ హైద్రాబాద్ వారు కోరుట్ల మున్సిపాలిటీ కి "టీజీపీసీబీ ఉత్తమ పర్యావరణ పనితీరు " అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డు ను తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ గుగ్లావత్ రవి ఐఏఎస్ ల చేతుల మీదుగా గురువారం అందుకున్నారు. ఈ సందర్భంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణ పరిధిలో ఇంటింట చెత్త సేకరణ, వెహికల్ ట్రాకింగ్ సిస్టం, తడి చెత్త తో ఎరువు తయారీ, డి ఆర్ సి సి సెంటర్ ద్వారా చెత్తను తడి పొడి చెత్త గా వేరు చేస్తూ పర్యావరణానికి హానికలుగకుండా ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చుటకు మున్సిపల్ ఆటోల ద్వారా సేకరించిన చెత్తను వివిధ రకాలుగా వేరుచేసి రీసైక్లింగ్ కొరకు పంపడం జరుగుతున్నదన్నారు. ఇందుకుగాను తెలంగాణ ప్రభుత్వ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో సర్వే నిర్వహించి మన కోరుట్ల మున్సిపాలిటీని "ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డుకు ఎంపిక చేసి అవార్డును ప్రధానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు వచ్చేందుకు సహకరించిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ లు అందజేత

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి బిఆర్ఎస్ చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోని అర్హులైన వారందరిని గుర్తించి ఇందిరమ్మ ప్రెసిడెంట్ పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజలు కూడా సన్నబియ్యంతో కడుపునిండా ఉండాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని గ్యారెంటీలను అందజేస్తూ అభివృద్ధి సంక్షేమ వైపు ముందుకు సాగుతుందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు వచ్చిన హామీ మేరకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహాలక్ష్మి ్మ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ లాంటి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. కోరుట్ల నియోజకవర్గం మొత్తంలో సుమారు 5000 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్



పత్రాలను అందజేయడం జరుగుతుందని, ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని నిర్మాణం ఎలా జరుగుతుంటే అలా డబ్బులు మీ బ్యాంకు ఖాతాలో జమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుల్లు ఏలేటి శశిందర్ రెడ్డి, వివిధ గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వివిధ శాఖల మండలాద్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో నాల్గవ రోజు కోరుట్ల పురపాలక సంఘంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ర్యాలీ, అన్నీ వార్డులలో పర్యావరణ, ప్లాస్టిక్ నిషేదం పై నినాదాలతో పట్టణ ప్రజలకు సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడరాదు అని, "చెట్లు నాటుదంపచ్చదనాన్ని పెంచుద్దాం", తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట , సీజీనల్ వ్యాదులు రాకుండా ముందు జాగ్రత్త గురించి, ఎనిమల్ బర్త్ కంట్రోల్ పై అవగాహన కల్పించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భంగా ఐలాపూర్ రోడ్ లో మొక్కల నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, జిల్లా వైద్యాధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్, మున్సిపల్, డీఈఈ, ఏఈ, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్.పి. లు, మహిళా సంఘ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పైడిమడుగు గ్రామంలో గ్రామ దేవతల పునః ప్రతిష్ట

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** మండలంలోని పైడిమడుగు గ్రామంలో గ్రామదేవతల పునః ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు జువ్వాడి కృష్ణారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, ఆశిరెడ్డి రాజేశం, కృష్ణారెడ్డి, సత్తిరెడ్డి దొమ్మటి నరేందర్, దొమ్మటి తిరుపతి, అక్షయ్, రాజశేఖర్, రాంమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని గుమ్లాపూర్, సంగెం, నాగులపేట గ్రామాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులు కావాలని ఎంపీడీఓ వోదెల రామకృష్ణ తెలిపారు. ప్రకృతిని మనం కాపాడితే అదే మనల్ని కాపాడుతుందన్నారు. ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మమత, ఈసీ ధారాసింగ్, టిఏ స్రవంతి, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై రెవెన్యూ సదస్సు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం మీద అవగాహన సదస్సు మండలంలోని వెంకటాపూర్, గుమలాపూర్ గ్రామాల్లో గురువారం నిర్వహించారు. ఈ గ్రామ సభలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి పేరుతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని, కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా భూభారతి చట్టాన్ని తీసు కొచ్చిందని, ఈ భూభారతిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టిబాబు, శంకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేశం గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు కారుకూరి నర్సయ్య, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి తదితరులున్నారు

# జగిత్యాల అభివృద్ధి పనులకు 70 కోట్ల నిధులు మంజూరు..

## ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రైజింగ్ 2047,100 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణ 9 వ వార్డు లింగం చెరువు వద్ద వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అంతకుముందు ఇటీవల మరణించిన 9వ వార్డు అర్ పి నూరి కి సంతాపంగా మోనం పాటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూనూకపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ నీ జగిత్యాల పట్టణంలో కలపడం జరిగింది జగిత్యాల చుట్టు గ్రామాల పరిసర ప్రాంతాలు కలపడం వల్ల అభివృద్ధి వేగంగా పెరిగింది.100 రోజుల ప్రణాళిక తో పట్టణం పారిశుద్ధం పచ్చదనం.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో పట్టణం లో18వేల ఇండ్లకు ఉచిత కరెంట్.20వేల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. అభివృద్ధి సంక్షేమం రెండు సమానంగా రాష్ట్రం లో డబల్ బెడ్ రూం కలని లో దాదాపు సగం ఇండ్లకు సీసీ రోడ్లు పూర్తి అయ్యాయి..రాష్ట్రం ఎక్కడాలేని విధంగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం. పట్టణంలో 25 కోట్ల తో పనులు జరుగుతున్నాయి ,జగిత్యాల పట్టణం లో కలిపిన ప్రాంతాలకు 20 కోట్లు,స్పెషల్ గ్రాంట్ 50 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి.రాయికల్ పట్టణానికి 15 కోట్ల మంజూరు



అయ్యాయి.జగిత్యాల ప్రజల పక్షాన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు కృషి చేస్తున్న..జగిత్యాల పట్టణం లో తాగు నీటి కోసం 36 కోట్ల తో పనులు జరుగుతున్నాయి..ఎస్ కె ఎన్ ఆర్ కళాశాల లో తాగు నీటి ట్యాంక్ నిర్మాణం తో శంకుల పల్లె,పోచమ్మ వాడ,హనుమాన్ వాడ ఇతర ప్రాంతాలకు నీటి కష్టాలు తీరుతాయి.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన,మాజీ కౌన్సిలర్ లు శ్రీలత రామ్మోహన్ రావు,కోలగాని సత్యం, క్యాదసు నవీన్,సిరికొండ రాజయ్య,వొంటిపులి రాము,ములసపు మహేష్, చిట్ల మనోహర్,రవి శంకర్,, ఎ ఇ లు అనిల్, శరన్ , టీ పి ఓ శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

## జిల్లా కలెక్టర్‌బి. సత్యప్రసాద్

సారంగాపూర్ ప్రభాత వార్త :

భూభారతి చట్టం అమల్లో భాగంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని రంగపేట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరై పరిశీలించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, రైతులతో మాట్లాడి వారి సందేహాలు నివృత్తి చేసారు అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని భూ సమస్యలేని రాష్ట్రంగా తీర్చిదిద్దుటకై ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం-2025, భూభారతి నియమావళి-2025 అమలుకు సంబంధించి జూన్ 3, 2025 నుండి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ఆదేశాలు జారీచేయబడ్డాయన్నారుభూ భారతి రెవెన్యూ సదస్సులు. జగిత్యాల జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ లోని అన్నీ మండలాల రెవెన్యూ గ్రామాలలో జూన్ 3, 2025 నుండి జూన్ 20, 2025 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించబడుతున్నాయన్నారుఈ సదస్సులలో అధికారులు గ్రామాల వారీగా సందర్శించి, రైతుల భూ




సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తారన్నారు, రైతులు తమ భూ సమస్యల దరఖాస్తులతో పాటు సంబంధిత పత్రాలను సమర్పించాలని అన్నారు జిల్లాలో జూన్ 3 నుండి జూన్ 20 వరకు జరగబోయే రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ రెవెన్యూ గ్రామాల వారీగా వచ్చిన అటువంటి దరఖాస్తులను నేరుగా పరిశీలన చేసి పరిష్కరించాలని సకాలంలో పూర్తి చేయాలని వారు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ , సారంగాపూర్ తహసీల్దార్ వాహిదోద్దీన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ప్రజా నాయకుడు ఆనాటి ప్రతిపక్షంలో పేద ప్రజలకు మద్దతుగా నిలిచిన నాయకుడు ప్రస్తుత చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో గురువారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంగడి బజార్ ఆవరణలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువరి నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ కొడిమ్యాల పిడుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ కేడీసీసీబీ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి, నాయకులు చంద్రమోహన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, కోలపురం రమేష్, వినోద్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోరపల్లి గ్రామం హనుమాన్ టెంపుల్ పునః నిర్మాణ కార్యక్రమం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామ హనుమాన్ టెంపుల్ పునఃనిర్మాణ కార్యక్రమంలో భాగముగా ఉదయం కెనాల్ నుండి టెంపుల్ వరకు శివలింగం నంది వినాయకుడు నవగ్రహాలు స్వామి వార్ల విగ్రహ ఊరేగింపు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ఆడపడుచు అందరూ మంగళ హారతులతో స్వామి వారికి ఆహ్వానం పలుకుతూ గ్రామ ప్రజలు అన్ని కుల సంఘాల సభ్యులు అందరూ ఊరేగింపులో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అన్ని కుల సంఘాల వారు యూత్ సభ్యులు అందరూ పాల్గొని ఇట్టి కార్యాక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## ఘనంగా మహాలక్ష్మి అమ్మవారి దేవాలయ విగ్రహ ప్రతిష్ట

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా అంతర్గాం గ్రామంలో మహాలక్ష్మి శ్రీ అమ్మవారి దేవాలయ విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు ఈ పూజా కార్యక్రమానికి మాజీ మంత్రులు శ్రీ రాజేశం గౌడ్ శ్రీ సుద్దాల దేవయ్య పాల్గొన్నారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ స్థానిక గ్రామస్తులు కూడా ఉత్సాహపూర్వకంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొని



విజయవంతంగా నిర్వహించారు విగ్రహ ప్రతిష్ట అనంతరం స్వచ్ఛందంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్తులు పూజారులు ఇతర అతిథులు బోధనాత్మక,సాంస్కృతిక వేడుకలో పాల్గొని ఆనందం పంచుకున్నారు మహాలక్ష్మి శ్రీ అమ్మవారి ఆశీర్వాదాలు అందరికీ లభించాలని భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు కొనసాగాలని నిర్వహకులు అమ్మ వారిని కోరుకున్నారు

# జగిత్యాల వార్త

## పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత

బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

నానాటికి పెరిగిపోతున్న భూతాపం వల్ల తరచుగా అనావృష్టి అతివృష్టిలు ఏర్పడుతున్నాయని, అందుకే పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతగా తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ రాచకొండ యాదగిరి బాబు పేర్కొన్నారు.జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జగిత్యాల పట్టణం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం విద్యానగర్ ఆవరణలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ అభియాన్ జిల్లా కన్వీనర్ కస్తూరి సత్యం, కో కన్వీనర్ సత్యనారాయణ తో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ, అనంత కోటి విశ్వంలో జీవరాశులు మనుగడ సాధించేందుకు అనుకూలమైనది భూగ్రహం మాత్రమే నని, ఆధునిక మానవుడు తన మనుగడ కోసం చేస్తున్న పారిశ్రామీకరణ ద్వారా కర్బన ఉద్గారాలు పెరిగి గ్లోబల్ వార్మింగ్ కు కారణం అవుతు న్నాయని వాతావరణ పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నలవల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు అనుమల్ల క్రిష్ణహరి, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శి బొడ్డు పెద్ద గంగారం, జిల్లా కోశాధికారి సుంకేటదశతరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మరి పెల్లి సత్యం, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జగిత్యాల మండల అధ్యక్షులు ఇట్నేని రమేష్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, మాజీ కౌన్సిలర్ కాయితి శంకర్, జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి రాజు, ఓబీసీ జిల్లా కార్యదర్శి పుప్పాల ప్రభాకర్, జున్ను రాజేందర్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న, పట్టణ ఉపాధ్యక్షులు బైరి రాజేందర్, పవన్ సింగ్, మహిళా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ శిక్షణ విద్యార్థులకు పరీక్ష

అక్షర హై స్కూల్ యాజమాన్యం అభినందన

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామంలో నూతనంగా ప్రారంభించినటువంటి ఇషా ఇన్స్టిట్యూషన్స్ కంప్యూటర్ శిక్షణ శిబిరం వేసవి సెలవులలో విద్యార్థులు విద్యార్థులకు కంప్యూటర్ విద్యలో శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్న మూడవ తరగతి నుండి ఇంటర్ డిగ్రీ విద్యార్థిని విద్యార్థులకు గురువారం రోజు కోల్వాయి గ్రామం లోని అక్షర హై స్కూల్ లో కంప్యూటర్ కోర్సు కు సంబంధించి శిక్షణ పొందిన 106 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్టు ఇన్స్టిట్యూషన్ వ్యవస్థాపకులు పాకల రాజేష్ తెలిపారు.15 రోజుల తర్వాత పరీక్ష రాసిన విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత ప్రకారంగా సర్టిఫికెట్లు ప్రదానం చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా అక్షర హై స్కూల్ కరస్పాండెంట్ మారుతి మాట్లాడుతూ మారుమూల పల్లెటూరుల లో విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ చదువులో శిక్షణ కొరకు ఇన్స్టిట్యూషన్ ప్రారంభించడం అభినందించదగ్గ విషయమని ప్రస్తుత కాలంలో కంప్యూటర్ విద్య ప్రతి ఒక్కరికి అవసరమని అలాంటి కంప్యూటర్ విద్యను అందరికీ అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్న ఇన్స్టిట్యూషన్స్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అక్షర హై స్కూల్ యాజమాన్యం కరస్పాండెంట్ మారుతి మరియు ఇన్స్టిట్యూషన్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు


జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు ఎన్ ఎం ఎం ఎస్ ఎంపికైన విద్యార్థులు వీరిని ప్రిన్సిపల్ సరిత దేవి వైస్ ప్రిన్సిపాల్ నాగేష్ ఉపాధ్యాయ బృందం అభినందించారు

# క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

### అర్బన్ వైద్యాధికారి డాక్టర్ వాణి రెడ్డి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



క్షయ వ్యాధి పట్ల అనుమానం ఉన్నవారు పట్టణంలో అర్బన్ హెల్త్ సెంటర్ లో జరిగే క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా టిబి అధికారి డాక్టర్ శ్రీనివాస్,అర్బన్ వైద్యాధికారి డాక్టర్ వాణీ రెడ్డి లు పేర్కొన్నారు.టి బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం 100 రోజుల కార్యాచరణలో భాగంగా పట్టణంలోని అర్బన్ హెల్త్ కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ వాణి రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత క్షయ నిర్ధారణ క్యాంప్ లో పరీక్షలు నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా టీబీ అధికారి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వాణి రెడ్డి లు వేర్వేరుగా మాట్లాడుతూ..క్షయ అనుమానితులను స్థానికంగా పరీక్షి ంచి,ఎక్స్ రెలు కూడా నిర్వహించి పలితాలు వెంటనే తెలుపుతున్నాము అని అన్నారు. వీరిలో ఎక్కువగా 60 సంవత్సరములు పైబడిన వృద్దులు,పొగ తాగే వారు, ఆల్కహాల్ సేవించేవారు,పొగాకు తినేవారు, డయాబెటిస్ ఉన్నవారు, పూర్వం టీబీ మందుల వాడిన వారు,వారి సన్నిహితులకు పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణ అయితే ఉచిత మందులతో పాటు పోషణ బత్యం ఇవ్వబడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా టీబీ నాట్ కోరుట్ల కు 15 శాంపిల్స్ పంపించనైనదని,100 రోజుల కార్యాచరణ లో అన్ని వార్డులు కవర్ చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా టీబీ కోఆర్డినేటర్ హరీష్, సూపర్వైజర్ జగన్నాథం,సిబ్బంది ఆంజనే యులు, రంజిత్,ఏఎన్ఎంలు లత,పద్మ,ఆశ కార్య కర్తలు , తదితరులు పాల్గొన్నారు.

---

## ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో కోలేటి జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలను వీర్లపల్లిలోని శ్రీ ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈశ్వర కృప వృద్ధాశ్రమం అధ్యక్షులు పిటి.స్వామి హాజరయ్యారు. గోదావరిఖని పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు చిదురాల రవీందర్, తెలంగాణ ఆర్యవైశ్య విద్యావంతుల రాష్ట్ర అధ్యక్షులు బల్ల చంద్రప్రకాష్ గుప్త, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు చొక్కారపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిటి.స్వామి, చిదురాల రవీందర్ తదితరులు కేక్ కట్ చేసి కోలేటి దామోదర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి రాజకుమార్, చింతకింది కృష్ణ, అప్పల విలాస్, రేణికుంట్ల చందర్, చిట్టిమల్ల కిషోర్, వెంకట ముత్యం, కోటగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలోని సభ్యులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఎండిహెచ్‌డబ్ల్యూఎస్‌లో కోలేటి దామోదర్ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:




రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలను కోలేటి సేవాదళ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు పల్లె రమేష్ ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని గాంధీ నగర్‌లోని ఎండిహెచ్‌డబ్ల్యూఎస్ పిల్లల ఆశ్రమంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా కోలేటి దామోదర్ పోలీస్ స్టేషన్‌లను ఆధునీకరించారని, రానున్న రోజుల్లో ఆయన మరెన్నో పదవులు చేపట్టాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కోలేటి సేవాదళ్ సభ్యులు పాణి, శ్రీమాన్,చందర్, నిఖిల్, సుమన్,చోటు,కార్తీక్,చరణ్,సిద్ధు,రాంబాబు,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## టియుసిఐ ప్రథమ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:

8న గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్, జిల్లా నాయకులు గూడూరు వైకుంఠం గోదావరిఖని, ఎన్టీపీసీలలో కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ మహాసభలో సంఘటిత అసంఘటిత రంగ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల తో పాటు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను చర్చించి, భవిష్యత్ పోరాటాలు రూపొందించుకునేందుకు ఈమహాసభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు కలవల రాయమల్లు, ఇనుగాల రాజేశ్వర్, మాట్ల సమ్మయ్య, పులిపాక రాజేందర్, రాజయ్య, తూళ్ళ శంకర్, మాటేటి పోషం, దీక్షా కుమారి, లక్ష్మి , దుర్గ, సాయి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నేతల కోసం కాదు... ప్రజలకు అనుకూలంగా చేయండి

### ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త:

డివిజన్ల పునర్ విభజన... అధికార పార్టీ నేతల కోసం కాదు... ప్రజలకు అనుకూలంగా చేయాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణ శ్రీని కలిసి వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థలో డివిజన్ల పునర్విభజన ముసాయిదా నోటిఫికేషన్ గందరగోళంగా ఉందని, ఎలాంటి పారదర్శకం చూపలేదని, ఏదో చేశామా అంటే చేసాం అని హడావుడిగా తప్పుల తడాకగా డ్రాఫ్టింగ్ నోటిఫికేషన్ తయారు చేశారని విమర్శించారు. చాలామంది ఓటర్లను లెక్కించకుండానే కేవలం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోనే సిబ్బంది కూర్చొని మొక్కుబడిగా ముసాయిదా తయారు చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని డివిజన్లలోని ఓటర్లను పరిగణనలోకి తీసుకోకుండా, పార్ట్ అని పొందుపరచడం అయోమయానికి దారితీస్తోందన్నారు. ఓటరు జాబితా పొంతన లేకుండా ఉండడం పట్ల పలువురు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇక పోతే 5వ ఇంక్లయిన్, పరుశురాం నగర్ 33వ డివిజన్‌గా ప్రస్తుతం కొనసాగుతుందని, ఇందులో సుమారు 32వందల ఓట్లు ఉండగా, ఇందులో నుంచి పరుశురాం నగర్ ప్రత్యేక డివిజన్ సృష్టించి 33వ డివిజన్‌లో సంబంధం లేని తిలక్ నగర్, విఠల్ నగర్ ఓట్లను చేర్చడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

## విద్యార్థుల విద్య సామర్థ్యాల పెంపునకు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ఎంఈఓలు కృషి చేయాలి: కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

విద్యార్థుల విద్య సామర్థ్యాల పెంపునకు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ఎంఈఓలు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం పెద్దపల్లి అమర్ నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో జరిగిన కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ఎంఈఓల వర్క్ షాప్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జూన్ 12వ తారీకు నుండి విద్యా సంవత్సరం మొదలవుతుందని, కావున పాఠశాల ప్రారంభం నుండే విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను పెంచడంలో ప్రతి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, ఏఎంఒ పిఎం షేక్, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుండి పడ్డవ్యక్తి ని ఆస్పత్రికి తరలించినపోలీసులు

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని పోత్కపల్లి 29 రైల్వే గేట్ వద్ద సుమారు 12 గంటల ప్రాంతంలో దానాపూర్ ట్రైన్ నుండి ప్రమాదవశాత్తు గుర్తు తెలియని వ్యక్తి ట్రైన్ డోర్ నుండి కింద పడిపోయాడు పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ సూచనల మేరకు అక్కడికి చేరుకున్న బ్లూకోల్ట్ సిబ్బంది శంకర్ తోపాటు శివశంకర్ అక్కడికి చేరుకొని ప్రమాదానికి గురైన వ్యక్తికి ప్రథమ చికిత్స చేసి అంబులెన్స్ లో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడిన బ్లూకోల్ట్ సిబ్బందిని పోత్కపల్లి ఎస్సై తోపాటు గ్రామస్తులు అభినందించారు .



# మెట్‌పల్లి వార్త



## ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ముప్పు

### మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:




ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి ముప్పు పొంచి ఉందని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని చెరువు కట్ట పైన మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించడంతో పాటు,ప్రజలకు జూటు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ..వాతావరణ మార్పులు,కాలుష్యం,గ్లోబల్ వార్మింగ్ నుంచి భూమిని కాపాడేందుకు చెట్లు నాటడం, నీటిని ఆదా చేయడం,ప్లాస్టిక్ వాడకం తగ్గించడమే సరైన మార్గం అని,చిన్న చర్యలతోనే పెద్ద మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంచాలని,మన భవిష్యత్తు కాదు ముందు తరాల భవిష్యత్తు కూడా మన చేతుల్లోనే ఉందని తెలిపినారు. ఈకార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,సోమిడీ శివ,నర్సయ్య,నిజాం, అశోక్ ,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## మనాలా గిరిజన బిడ్డ భూక్యా పద్మజకు జేఎన్ టీయూ డాక్టరేట్

రుద్రంగి, ప్రభాతవార్త:




రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన భూక్యా పద్మజ పి హెచ్ డి పట్టా సాధించారు. మానాల బడి తండ గ్రామంలోని నిరుపేద కుటుంబంలో జన్మించిన పద్మజ పెళ్లి తర్వాత చదువును ఆపకుండా పట్టుదలతో ముందుకెళ్లి చికిత్స కోసం నానో వేసికులర్ ట్రాన్స్ డెర్మల్ ప్యాచ్ ల డిజైన్ మరియు అభివృద్ధి అనే అంశంపై డాక్టరేట్ పూర్తి చేశారు. భూక్య పద్మజ భర్త గుగులోత్ బలరాం నాయక్ కరీంనగర్ కోర్టులో న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు.పెళ్లి అయిన తర్వాత చదువును ఆపకుండా తన భార్యని చదివిస్తూ పి హెచ్ డి డాక్టరేట్ పూర్తి చేయడంలో కీలక పాత్ర పోషించారు. మంగళవారం రోజున కూకట్ పల్లి హైదరాబాద్ లో జే ఎన్ టి యు యూనివర్సిటీ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా పద్మజ పిహెచ్ డి పట్టా అందుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మొట్టమొదటి గిరిజన బిడ్డకు డాక్టరేట్ రావడంతో పలువురు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఉమ్మడి గ్రామ ప్రజలు అభినందించారు. బి పద్మజ 17 మార్చి 2025 న హైపర్‌టెన్షన్ చికిత్స కోసం నానోవేసికులార్ ట్రాన్స్‌డెర్మల్ ప్యాచ్‌ల డిజైన్ మరియు అభివృద్ధి అనే అంశంపై డాక్టరేట్ పి హెచ్ డి పూర్తి చేశారు. ఈ పరిశోధన డాక్టర్ ఎస్. శోభారాణి మార్గదర్శకత్వంలో సెంటర్ ఫర్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, యూసిఈఎస్టిహెచ్, జేఎన్ టీయూలో నిర్వహించబడింది.

# మూడు నెలలలోగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

*సిరిసిల్ల బ్యూరో, జూన్ 05, ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులుమూడు నెలల్లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. గురువారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన సిరిసిల్ల నియోజకవర్గంలోని ఆయా మండలాల లబ్ధిదారులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపేందుకు విచ్చేయగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ వీరితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. పేదలు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని వివరించారు. మంజూరు పత్రాలు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా ఏర్పాట్లు చేస్తుందని వివరించారు. నిర్మాణానికి డబ్బులు లేని మహిళా సంఘాల సభ్యులకు గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా పట్టణాల్లో మెప్మా ద్వారా రూ. లక్ష రుణం అందిస్తామని తెలిపారు. త్వరితగతిన ఇండ్లు మొదలు పెట్టాలని సూచించారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి,



మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్ల తో ఫోటో తీయించి, అప్లోడ్ చేయించాలని పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బులు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. దీనికి ఎవరి పైరవీ అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. తమకు ఇండ్లు మంజూరు చేయించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ఆయా గ్రామాల లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీడీ హౌసింగ్ శంకర్, వివిధ మండలాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకై షీ టీం షీ టీమ్

**ఏఎస్ఐ ప్రమీఉపాధి హామీ కూలీలకు అవగాహన**

*గంభీరావుపేట,ప్రభాతవార్త:*

మహిళల రక్షణకై షీ టీం పనిచేస్తున్నట్లు షీ టీం ఏఎస్ఐ ప్రమీల అన్నారు. గురువారము గంభీరావుపేట మండలం గజ సింగవరం ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు. క్రైమ్ పై షీ టీం సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ అధ్యక్షతన సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలోని మహిళలు గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.భారతీయ యువత ఏ రకంగా సైబర్ క్రైమ్ కి గురవుతున్నారో దాని బారి నుండి ఎలా తప్పించుకోవాలో క్షుణ్ణంగా వివరించారు. మహిళలు సోషల్ మీడియాలో తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన ఫోటోలు షేర్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్ వస్తే వారితో మాట్లాడకూడదని ఎవరితో ఏమైనా సమస్యలు ఉన్న పక్షంలో తమకు తెలియజేస్తే వారి పేరును గోప్యంగా ఉంచి వారి సమస్యను తక్షణం పరిష్కరిస్తామన్నారు. వాట్సప్ గ్రూపుల ద్వారా వచ్చే వాటికి చాటింగ్




చేయకూడదని అదేవిధంగా తమకు సంబంధించిన ఫోటోలు ఎవరికి షేర్ చేయవద్దని వివరించారు. ఫోటోలు మార్ఫింగ్ చేసి కూడా వేధింపులకు గురి చేస్తారని అలాంటివారిని నమ్మవద్దని అపరిచిత వ్యక్తుల ద్వారా వచ్చే ఫోన్ కాల్స్ పై మహిళలు అప్రమత్తంగా సమాజంలో జరుగుతున్న సంఘటనలను వారికి ఫోన్ కాల్స్ వాట్సాప్ ఫేస్బుక్ ట్విట్టర్ తదితర వాటి నుండి ఎలాంటి ఫోన్ కాల్స్ గాని మెసేజ్ లు వచ్చిన తక్షణము 8712656425 షీ టీంకు సమాచారము ఒకవేళ ఫోన్ చేయకుండా ఉండే పక్షంలో వాట్సాప్ ద్వారా సమాచారం అందిస్తే తక్షణము వారిపై చర్యలు తీసుకుంటామని అనంతరం మండల పరిధిలోని నాగంపేట, దమ్మన్నపేట గ్రామాలలోని మహిళలకు అవగాహన కార్యక్రమంలో ఏ ఆర్ ఎస్ ఐ బీరయ్య, కానిస్టేబుల్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట నరసయ్య లతోపాటు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

మూడు నెలలకు ఒకేసారి కేంద్ర ప్రభుత్వం రేషన్ బియ్యం ఇవ్వడాన్ని హర్షిస్తూ గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన్ నేషన్ వన్ రేషన్ అనే కార్యక్రమం పెట్టి పేద ప్రజలు దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కేంద్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రస్తుతం మరొక అడుగు ముందుకేసి వర్షాకాలం దృష్ట్యా పేద ప్రజలు పస్తులు ఉండకూడదనే లక్ష్యంతో దేశ ప్రజలందరికీ ముందుగానే మూడు నెలలకు సరిపడా రేషన్ ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. దేశ ప్రజలను కాపాడే ఏకైక వ్యక్తి కేవలం



నరేంద్ర మోదీ అని అన్నారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గంట అశోక్, నాయకులు గుర్రపు నాగరాజ్ గౌడ్, బోయన్న గారి శ్రీనివాస్, కొక్కు దేవేందర్ యాదవ్, శ్రీనివాస చారి, మంద శ్రీనివాస్, బిద్ది నర్సింలు, జమున, చంద్రం యాదవ్, పుల్యా నాయక్, రంగు దేవరాజు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వంలో సుపరిపాలన అభివృద్ధి

**బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి**

*సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సుపరిపాలన, అభివృద్ధి లక్యంగా పని చేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు.గురువారం బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశం జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అధ్యక్షత జరిగింది. జిల్లా మండల స్థాయి పదాధికారులతో 11 ఏళ్ల మోదీ ప్రభుత్వం – సంకల్పంతో సాకారం జిల్లా కార్యశాల నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమలో ముఖ్య అతిథి అంజ న్ కుమార్ హాజరయ్యారు. అనంతరం జిల్లా కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షి ంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. జూన్ 6న అన్ని మండలాల్లో ఒకేస్థాయి కార్యశాలు,జూన్ 9న జిల్లా స్థాయిలో ప్రెస్ మీట్లు 10, 11 తేదీల్లో నియోజకవర్గాలలో ప్రెస్ కాన్ఫరెన్స్లు నిర్వహించడం జరుగుతుందని గోపి తెలిపారు. ఆ తర్వాత రోజు జిల్లా స్థాయిలో ప్రొఫెషనల్ మీట్స్ , మేధావుల సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రతి మండలంలో వికసిత్ భారత్ సంకల్ప్ సభ నిర్వహించాలని గ్రామ, నగర, పంచాయతీ పరిధిలలో రచ్చబండలు నిర్వహించాలని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గస్థాయిలో మోదీ 11 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులపై ఎగ్జిబిషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. మై గవర్న్మెంట్ ఆప్ లో ఈ ప్రోగ్రామ్స్ అన్నింటిని అప్ లోడ్ చేయాలి, చేయించాలని ఆయుష్మాన్ భారత్ యోజనలో వయో వృద్ధుల వివరాలు నమోదు చేయించాలన్నారు. జిల్లా, నియెజకవర్గ స్థాయిలలో డిజిటల్ కాంపిటేషన్స్ నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్ర మహేష్ ,అల్లాడి రమేష్ ,స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్ ,ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్ ,కన్వీనర్ గరిపెల్లి ప్రభాకర్ ,కో కన్వీనర్ నంద్యాడపు వెంకటేష్ జిల్లా పదాధికారులు, వివిధ మండలాల అధ్యక్షులు ,కన్వీనర్లు కో కన్వీనర్లు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

# నేను డబ్బులు కట్టినభూమిని ఎవ్వరు కోనరాదు

*వీర్నపల్లి ప్రభాతవార్త*

:రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామానికి చెందిన బంజారు గ్రామ మల్టిపర్పస్ వర్కర్ లక్ష్మన్ జిల్లా కలెక్టర్ కు విన్నవించు నాది ఏమనగా అయ్యా కలెక్టర్ గారు మా భూమి సమస్యను ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టి అమలు పరుస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులలో నైనా జరా పరిస్కరిండని మద్దిమల్ల గ్రామానికి చెందిన వికలాంగుడు లక్ష్మన్ భార్యతో కలసి తన బాధను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను మండల రెవెన్యూ అధికారులను మండల ప్రజాప్రతినిధులను గ్రామ పెద్దలను కోరుతున్నాడు వివరల్లోకి ఒసారి వెళితే మద్దిమల్ల గ్రామానికి చెందిన గూగ్గిల్ల వజ్రవ్వ వద్ద 2011 వ సంవత్సరంలో 1ఎకరం 20 గుంటల భూమికి, అప్పటి విలువ సదరు గ్రామ పెద్దలు నిర్ణయించిన ప్రకారం ఒక్క ఎకరం ఇరువది గుంటల భూమికి 138000/ ఒక్క లక్షల ముప్పది ఎనమిది వేల రూపాయలకు ధర చేసి 130000, రూపాయలు ముట్టినవి కానీ ఇట్టి భూమి పట్టా పుస్తకంలో 36 గుంటల భూమి మాత్రమే ఉన్నాది నేను ఇట్టి భూమిని సరిచేసి గ్రామ పెద్దల సమక్షంలో కాగితం రాసియిస్తే మిగిలిన 8 వేల రూపాయలు కట్టుతానని చెప్పగా ఈ సమస్యను గత 14 సంవత్సరాల నుండి ఇలాగే ఎల్లదిస్తూ వస్తున్నారు వజ్రవ్వ నా డబ్బులు తిరిగి ఇవ్వలేదు, నాకు భూమి కూడా ఇవ్వకపోగా తేది 04/05/2025 బుధవారం రోజున మండలంలోని బంజారు గ్రామానికి చెందిన ఓ వ్యక్తికీ విక్రయిస్తున్న రన్న సమాచారం తెలుసుకొని భూమి ఉన్న మొఖమీదకి వెళ్లి భూమి సమస్య ఉండగా అమ్మకలు కొనుగోలు జరపారాదని కొనుగోలు దారుకు చెప్పడం జరిగింది అయినప్పటికీ సదరు వ్యక్తి భూమి కొనుగోలు చేస్తే నిలిపి వేయాలని తనకు తెలియకుండా భూ క్రయ విక్రయలు జరుపకుండా చూడాలని తేది 03/5/2025 మంగళవారం రోజు మద్దిమల్ల గ్రామంలో జరిగిన భూ భారతి రెవిన్యూ సదస్సులో కూడా అర్జీ ఇవ్వడం జరిగిందని లక్ష్మన్ మండల ఎమ్మార్వోను కోరుతూ గ్రామ పెద్దలు చెప్పిన విదంగా సమస్య పరిష్కరానికి ఒప్పుకుంటానని ఎమ్మార్వోను కోరుతున్నారు,ఎన్నో సార్లు జిల్లా కలెక్టర్ కు, మండల ఎమ్మార్వో లకు, ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమంలో కూడా అర్జీలు ఇచ్చినప్పటికి తన భూ సమస్య పరిస్కారం కాలేదని ఇప్పుడైనా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో భూ భారతి పరిష్కరాం అవుతుందని లక్ష్మన్ ఆశతో ఉన్నారు

# ప్రతి ఒక్కరు ఓక్క మొక్కను నాటి సంరక్షణ చేయాలి

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

పర్యావరణన్ని రక్షి ద్దాం భూమిని కాపాడుదాం అని పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్లాస్టిక్ వాడకం వాళ్ళ పర్యావరణం దెబ్బతింటుందని ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటి సంరక్షణ చేసే బాధ్యతను చేపట్టాలని మండల ఎంపిడిఓ వాజీద్ ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమంలో మాట్లాడారు ఇ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పంటలు పండించే రైతులు ఆర్గానిక్ వ్యవసాయంను ప్రోత్సాహస్తూ ప్లాస్టిక్ నిషేధం చేపట్టాలని, ప్రజలు అడవులను నరికివీయడం తిరిగి చెట్లను నాటకపోవడం వల్ల వాతావరణ సమతుల్యతల కారణంగా మార్పులు సంబవించడం జరుగుతుందని తద్యారా మానవ జాతి మనుగడకు ముప్పువాటిల్లుతుందని అన్నారు జూన్ 05 2025 రోజున ప్రతి సంవత్సరాం మాదిరిగానే మొక్కలు నాటి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకోవడం జరిగిందని అన్నారు కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి తిరుపతి, ఉపాధిహమి ఫీల్డ్ అస్టెంట్ అజ్మీరా రాజు,కారోబార్ రాజు, క్యారం రాజు ఎల్లం తదితరులు ఉన్నారు



## ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి హానికరం..

### పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి..

### పురుగు మందుల వినియోగం తగ్గించి నేలను కాపాడుకోవాలి..

### పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలి...

### కలెక్టర్ పమేలా సత్పతి

*మానకొండూర్, ప్రభాతవార్త :*

ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి హానికరమని, ప్లాస్టిక్ ను ప్రజలు వాడవద్దని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి తెలిపారు. గురువారం మానకొండూర్ మండలం లలితాపూర్ పంచాయతీ కార్యాలయంలో పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగానికి దూరం ఉండాలని కోరారు. ఈ మేరకు అధికారులు గ్రామాల్లో నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంట చేతికి వచ్చిన తర్వాత వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియ దున్నాలన్నారు. పురుగుమందుల వినియోగం తగ్గించి నేలను కాపాడుకోవాలన్నారు. పచ్చని భూమి, స్వచ్ఛమైన గాలి, అందరికీ మంచినీరు పర్యావరణ పరిరక్షణ తోనే సాధ్యమన్నారు. ప్రకృతి రక్షణకు మొక్కలు నాటి ఆరోగ్యకరమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత లలితాపూర్ కొరకు ప్రయత్నం చేయాలని సూచించారు. రైతులు పురాతన సేద్యపు పద్ధతులు ఇరుసాలు గడ్డితో సహ దుండడం నేలను నిర్మిత పద్ధతుల ద్వారా సారవంతంగా తయారుచేసి సేంద్రియ పద్ధతుల ద్వారా అధిక దిగుబడిని పొందాలని సూచించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ పమేల సత్పత్తి కీ, మానకొండూర్ మార్కెట్ చైర్మన్, మధ్రి ఓదెలు, మాజీ సర్పంచ్ మధ్రి కవిత పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మాల్లిన్నాంగ్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి..స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌మొక్కలు నాటి పరిశుభ్రత పాటిస్తున్నందుకు మేఘాలయ రాష్ట్రంలోని మాల్లిన్నాంగ్ గ్రామం ఆసియా ఖండంలోనే పరిశుభ్రమైన గ్రామంగా నిలిచిందని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. మీరు కూడా ఆ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని.. పరిశుభ్రత పాటిస్తూ అభివృద్ధి చెందాలని సూచించారు.అనంతరం పర్యావరణ రక్షణ ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు మార్కెట్ చైర్మన్ మధ్రి ఓదెలు, డిఆర్ డిఓపి వేణు మాధవరెడ్డి, ఎంపీడీవో వరలక్ష్మి, యునిసెఫ్ ప్రతినిధి కిషన్ స్వామి, స్వచ్ఛ భారత్ సమన్వయకర్త రమేష్, ఎంపీ ఓ కిరణ్, ఏపీవో శ్రీనివాస్, ఏపీఎం సంతోష్, పంచాయతీ కార్యదర్శి జీవిత, అధ్యక్షులు సుజాత,మండల



## మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించాలి...!!!

### డాక్టర్ కవ్వంపల్లి ఆధ్వర్యంలోమల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ లకు వినతిపత్రాలు అందజేత

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

త్వరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు చోటు కల్పించాలని మాదిగ సమాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో ఎమ్మెల్యేలు మందుల సామెల్ (తుంగతుర్తి),అద్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి),తోట లక్ష్మీకాంతరావు (జుక్కల్ ), కాలె .యాదయ్య(చేవెళ్ల) ఢిల్లీ లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ను విడివిడిగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు. రాష్ట్ర మంత్రివర్గంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆరు స్థానాల్లో భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కసరత్తు చేపట్టారని, ఈ మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని కోరారు. జనాభా నిష్పత్తి ప్రకారమే కాకుండా సామాజిక సమీకరణలను దృష్టిలో పెట్టుకొని మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మాదిగలు 33 లక్షల మంది ఉన్నారని, తాజా లెక్కల ప్రకారం ఆ సంఖ్య రెట్టింపైన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఈ లెక్కన మాదిగలకుమంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు. మంత్రివర్గ విస్తరణలో తమకు న్యాయం జరుగుతుందని మాదిగలు ఆశలు పెట్టుకున్నారని, వారి ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా మంత్రివర్గంలో మాదిగలకు అవకాశం కల్పించేలా చూడాలని కోరారు. మాకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూరుతుందని, 30 సంవత్సరాలుగా నానుతూ వచ్చిన ఎస్సీ వర్గీకరణ సమస్యపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘంతోపాటు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ అధ్వర్యంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటుచేసి వేగంగా న్యాయంచేశారని, అలాగే మంత్రివర్గ విస్తరణలోనూ మాదిగలకు న్యాయం



## ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ బడుల బలోపేతం..

### డిసిసి జనరల్ సెక్రెటరీ తాళ్లపెల్లి సంపత్ గౌడ్

### బడిబాట ప్రచారానికి మద్దతు..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలోనే ప్రభుత్వ బడులు బలోపేతం చేయబడ్డాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ తాళ్లపల్లి సంపత్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ ఆధ్వర్యంలో మానకొండూరు మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన బడిబాట ప్రచారానికి మద్దతుగా గంగిపల్లి గ్రామంలో ప్రచారంలో పాల్గొని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ప్రజా ప్రభుత్వంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రభుత్వ బడుల్లో ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు,మరుగుదొడ్ల నిర్మాణం,మైనర్ మరమ్మత్తులు వంటి మౌలిక సౌకర్యాల కల్పన జరిగి ఆధునీకరించబడ్డాయన్నారు.2024 డిఎస్సీ ద్వారా11000 పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు.నిష్ణాతులైన ఉపాధ్యాయులచే గుణాత్మక బోధన అందించబడి భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అవలీలగా అధిగమించే శారీరక మానసిక దృఢవికాసం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకే సొంతం అన్నారు.ప్రచారంలో కాంగ్రెస్ గంగిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ,ఎంపీటీసీ సంపత్,కాంగ్రెస్ నాయకులు రావుల చిన్న గౌడ్,నిఖిల్,దేవదాసు, జగ్గయ్య పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లు, వికాసం అవకతవకలపై కలెక్టర్ కు ఫిర్యాదు

### వెంటనే విచారణ చేపట్టాలని సిపిఐ నాయకుల ధ్వజం

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండలంలో అర్హులైన నిరుపేదలకు కేటాయించాల్సిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో, రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక లో ఎంపీడీవో వైఖరి పై విచారణ జరుపుట గురించి చిగురుమామిడి మండల సిపిఐ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం రోజున కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు విలేకరులకు తెలిపారు. వీరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ కోసం గ్రామ పరిపాలన కార్యక్రమంలో ఎంతోమంది అర్హులైన వారు దరఖాస్తులు చేసుకున్నారు. గ్రామాలలో అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామసభలలో లబ్ధిదారుల ఎంపిక జరగాల్సి ఉన్నప్పటికీ



అలా జరగడం లేదు. అధికారులు,అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు వింటూ అర్హులైన వారికి ఇండ్లు మంజూరీ చేయడం లేదు. ఎంతో మంది అర్హులైన వారు ఆయా గ్రామాల్లో ఇండ్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ జీవిస్తు న్నారు.అసలైన అర్హులకు అన్యాయం జరుగుతుంది. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం ఇటీవల రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించింది. యువ వికాసం పథకం కోసం ఎంతోమంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను కూడా గ్రామ సభల్లో పెట్టకుండా గ్రామాల వారిగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిక చేయడం కోసం లబ్ధిదారులను పిలిచారు. ఇంటర్వ్యూలు జరిగాయి. ఎంపిక విధానంలో ఎంపీడీవో పై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ఎంపీడీవో కార్యాలయంలో అర్ధరాత్రి వరకు అధికార పార్టీ నాయకులను కూర్చోబెట్టుకొని ఎంపిక చేసినట్లుగా మండలంలో విస్తృతంగా ప్రచారం జరుగుతుందని అన్నారు. కావున కలెక్టర్ స్పందించి చిగురుమామిడి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విధానంపై, రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికలో ఎంపీడీవో వైఖరి పై సమగ్రమైన విచారణ జరిపి,అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, రాజీవ్ యువ వికాస పథకం మంజూరీ చేసి అసలైన లబ్ధిదారులకు తగు న్యాయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ చిగురుమామిడి మండల సమితి వైపున కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అందె స్వామిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పీటీసీ,నాగెల్లి లక్ష్మారెడ్డిసిపిఐ మండల కార్యదర్శి, బూడిద సదాశివ సిపిఐ మండల సహాయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ను గ్రీన్ సిటీగా మార్చాలి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కరీంనగర్ ను గ్రీన్ సిటీగా మార్చేందుకు,పర్యావరణాన్ని కాపాడేందుకు పచ్చదనాన్ని పెంపొందించాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజులు ప్రణాళిక, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం నగరంలోని పద్మానగర్ ఏరియా మానేరు పరివాహక సమీపంలో నగరపాలక సంస్థ, మెప్మా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. అమృత్ మిత్రలో ఉమెన్ ఫర్ ట్రీ నినాదంతో పెద్ద ఎత్తున మహిళా సమాఖ్య సంఘాలు మొక్కలు నాటి సంరక్షణకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. అనంతరం మహిళా సమైఖ్యా సంఘాల మహిళలు,నగరపాలక సంస్థ అధికారులు ప్రతి ఒక్కరు యుద్ధంలా మొక్కలను నాటారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ..కరీంనగర్ నగరాన్ని గ్రీన్ సిటీగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు. ముఖ్యంగా మెప్మా మహిళల సమైక్య సభ్యులు ప్రతి ఒక్కరు వారి పేరిట మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహిళల గ్రూప్ సభ్యులు అమృత్ మిత్రలో మొక్కలను పెద్ద ఎత్తున నాటి సంరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ ఖాదర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమీషనర్ వేణుమాధవ్, మెప్మా పి.డి,ఈఈ సంజీవ్, డీఈ శ్రీనివాస్ రావు, డీఈ లచ్చిరెడ్డి,ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ స్వామి, డీఎంసి శ్రీవాణి, టీఎంసి మానస, సివిల్, అప్పులు,

## వెల్దిలో.. పర్యావరణ దినోత్సవం..

*మానకొండూర్, ప్రభాతవార్త:*

మండలంలోని వెల్ది గ్రామంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి హానికరమని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలోని కిరాణం షాపులు, చికెన్ సెంటర్, పలు షాపుల నిర్వాహకులకు ప్లాస్టిక్ సంచులు వినియోగించవద్దని గ్రామ పంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. అనంతరం ప్రభుత్వ హైస్కూల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, అంగన్వాడీ టీచర్స్ నందగిరి పద్మజ, రామగిరి పద్మజ, సిఏ లు వనిత, అరుణ, కనక లక్ష్మి, శ్రీమతి, గ్రామపంచాయతీ సిబ్బంది మహేందర్, కొమురయ్య , గ్రామస్తులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత......

## సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్ ఆధ్వర్యంలో (అల్గునూర్) ఎల్.ఎం.డి కాలనీలోని దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో జడ్జి మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాలని సూచించారు. అనంతరం ఏర్పాటైన సమావేశంలో జడ్జి మాట్లాడుతూ మొక్కలు కార్బన్ డై యాక్సైడ్ ను గ్రహించి మన జీవితానికి కావలసిన ఆక్సిజన్ ని అందిస్తాయని తెలిపారు. ప్రతి మనిషి ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలని, వృక్షో రక్షిత రక్షితః వృక్షాలను మనం రక్షిస్తే మనల్ని వృక్షాలు రక్షిస్తాయని అన్నారు. వాతావరణంలో వస్తున్న అనేక మార్పులకి మానవజాతి వృక్షాలను నిరక్ష్యం చేయడమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. పర్యావరణ మరియు గృహహింస, మోటారు వాహనాల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలకు చట్టపరమైన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శితో పాటు, మహిళా శిశువికాస కేంద్రం జిల్లా మేనేజర్ వి. సుధారాణి, లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ మరియు న్యాయ



# పోరండ్ల లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్...

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ లోహియా ఎడిబిలయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించి ఆయిల్ ఫామ్ మొక్కలు ప్లాంటేషన్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన అధికారి ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ... వరి పంటకు ప్రత్యామ్నాయంగా మార్కెట్లో డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ పంట వేసుకోవాలని సూచించారు. ఒక టన్ను పామ్ ఆయిల్ గెలల ధర రూ.. 20,058/ ఉందని ఒక ఎకరానికి 10 టన్నుల దిగుబడి వస్తుందని సంవత్సరానికి లక్షకు పైగా ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రతి రైతు వరి నుండి పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేయాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో మానకొండూరు ఉద్యానవనాధికారి బి రవళి, లోహియా ఎడిబిల్ ఆయిల్స్ మేనేజర్ కే. విజయ భరత్, ఏఈఓ పూర్ణచందర్, ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్, ఆయిల్ పామ్ రైతులు చీటీ రాజేశ్వరరావు, విజయకుమార్, గడ్డం సంతోష్ రెడ్డి, సింగిరెడ్డి నరసింహారెడ్డి, కిషన్ రెడ్డి, గ్రామస్తులు, పాల్గొన్నారు.




# రైతుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి...

## కలెక్టర్ పమేలా సత్పతి..

### చెంజర్లలో.. భూభారతి రెవెన్యూ సదస్సు..

మానకొండూర్, ప్రభాతవార్త:

భూభారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సులో రైతుల నుండి వచ్చిన భూమి సమస్యల దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు ఆదేశించారు.గురువారం మానకొండూరు మండలం చెంజర్ల గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్య పరిష్కరించాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఒక రైతు తన భూ సమస్య గురించి చెప్పుకొన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ తహసీల్దార్ విజయ్ కుమార్, నవాబు తాహసిల్దార్ సమ్మయ్య, ఆర్ ఐ లు ప్రీతి, రాములు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌను గురువారం అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్,ఆర్డిఓ మహేశ్వర్ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోద్నా వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్,బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , బిజెపి పార్టీ ప్రతినిధి న్నాపల్లి శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ ప్రతినిధి బర్కత్ అలీ, టిడిపి పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు



# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై ఏసీపి విచారణ

శంకరపట్నం, ప్రభాతవార్త:

మండలంలోని కరీంపేట్ గ్రామానికి చెందిన గడ్డం మల్లవ్వ, గడ్డం రాజు పై అదే గ్రామానికి చెందిన మెరుగు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇటీవల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. కాగా, సంబంధిత కేసుపై గురువారం హుజురాబాద్ ఏసీపీ మాధవి విచారణ చేపట్టారు. ఈ విషయంపై కరీంపేటకు వెళ్లి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో కేశవపట్నం ఎస్సై కొత్తపల్లి రవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

# విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి

## ఫోన్ కు దూరంగా పుస్తకాలకు దగ్గర ఉండాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఆధునిక కాలంలో కంప్యూటర్ వినియోగం అత్యవసరమైందని.. విద్యార్థులు కంప్యూటర్ పై పట్టు పెంచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కలెక్టరేట్ లోని చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బేసిక్




కంప్యూటర్ స్కిల్స్, ఫోటోషాప్ పై నిర్వహించిన సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులు ముగిశాయి. గురువారం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫోన్ కు దూరం ఉండి పుస్తకాలకు దగ్గర ఉండాలని విద్యార్థులకు సూచించారు.చదువు, క్రమశిక్షణను నమ్ముకుంటే ఉన్నత స్థానాలకు ఎదుగుతామని, దీంతో సమాజంలో గౌరవం వస్తుందన్నారు. ప్రతిరోజు కంప్యూటర్ పై ప్రాక్టీస్ చేయాలన్నారు. హోంవర్క్ గా ఒక పేజీ టైప్ చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఇది భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు.త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు కూడా కంప్యూటర్ పై శిక్షణ ఇస్తామన్నారు.అనంతరం విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా నియంత్రణ అధికారి అశోక్ రెడ్డి, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ వెంకట రాంబాబు,ప్రోగ్రాం ట్రైనర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# చిన్నారుల ఆత్మీయ నేస్తం బాలభవన్..

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

చిన్నారులకు ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ నిస్తూ.. వారికి బాల భవన్ ఆత్మీయ నేస్తంగా మారిందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆడిటోరియంలో విద్యాశాఖ, బాల భవన్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. 45 రోజుల శిక్షణ శిబిరంలో సంగీతం,జానపద నృత్యం, శాస్త్రీయ నృత్యం, మృదంగం, కర్ర సాము, అబాకస్, డ్రాయింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, చెస్, యోగా అంశాల్లో నిపుణులు సుమారు 938 మంది చిన్నారులకు శిక్షణ ఇచ్చారు.ముగింపు వేడుకల్లో చిన్నారుల ప్రదర్శనలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. అంత కుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బాల భవన్ శిక్షకులు ఓపికగా చిన్నారులకు శిక్షణ నిస్తూ వారిలోని ప్రతిభను వెలికితీస్తున్నారన్నారు. దీంతో విద్యార్థులకు కళలపై ఆసక్తి కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, జిల్లా విద్యా నియంత్రణ అధికారి అశోక్ రెడ్డి, బాల భవన్ సూపరిండెంటెంట్ మంజులా దేవి, ఇన్స్ట్రక్టర్ శ్రీధర్, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.






## హుజురాబాద్‌లో..
## కాంగ్రెస్ బలోపేతం భేష్..
### ప్రణవ్‌ను అభినందించిన పెద్దపల్లి ఎమ్మెల్యే..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో 15మాసాల క్రితం కొన్ని అనివార్యకారణాల వల్ల కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలైనప్పటికి పట్టువిడువని విక్రమార్కుడిలా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఓటమిని గెలుపుగానే స్వీకరించి, నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ ఫలాలను రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందేవిదంగా చర్యలు తీసుకుంటూ, ప్రజా కార్యక్రమాలలో నిత్యం తలమునకలు అవుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి దూకుడు పెంచిన ఒడితల ప్రణవ్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అభినందించారు. గురువారం ఒడితల ప్రణవ్ హుజురాబాద్ నియోజకవర్గంలోని పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే విజయరమణరావు నివాసంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలో పార్టీ గడిచిన సంవత్సర కాలంలో అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువైందన్నారు. హుజురాబాద్‌లో ప్రణవ్ పార్టీ బలోపేతం కోసం ఆయన కనబరుస్తున్న కృషిని విజయరమణరావు కొనియాడారు. ఇదే విధానాన్ని కొనసాగిస్తూ, రేపు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ రాజకీయాలలో అపార అనుభవం ఉన్న పెద్దల సూచనలు, సలహాలు ఎప్పటికప్పుడు తీసుకుంటూ నియోజకవర్గంలో ప్రజల మధ్యన ఉంటూ, ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటున్నానని, నేను ఎన్నికల్లోనే నియోజకవర్గ ప్రజలకు ఒకే హామీ ఇచ్చానని, నన్ను గెలిపించిన మీ వెంటేనే ఉంటా.. నన్ను పొరపాటున ఓడించిన మీ వెంటనే ఉంటా.. నియోజకవర్గ అభివృద్దే ద్యేయంగా పనిచేస్తానని, నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల నీడలోనే ఉంటున్నానని ప్రణవ్ తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, మహ్మద్ సజ్జు, ఖదీర్, సీనియర్ నాయకులు ముద్దమల్ల రవి, అజయ్, ప్రణయ్, రాకేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## బొంతుపల్లి లో వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠలు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో నూతనంగా గ్రామస్థుల విరాళాలతో నిర్మించుకున్న పోచమ్మ గుడిలో పోచమ్మ, భూ లక్ష్మి, మహలక్ష్మి, బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ఠకు మంగళహారతులతో మహిళలు హాజరు కాగా వేద పండితుల మంత్రోచ్ఛరణల, వాయిద్యాల నడుమ విగ్రహ ప్రతిష్ట గురువారం వైభవంగా జరిగింది.

-- గ్రామ ప్రజల సుభిక్షం కోరకే గ్రామ దేవతలు...

-- వొడితల ప్రణవ్....

గ్రామ ప్రజల సుభిక్షం కోరకే గ్రామ దేవతలు ప్రతిష్ఠించబడతాయని హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. బొంతుపల్లి గ్రామంలో జరిగిన గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టకు హాజరు కాగా నిర్వాహకులు, జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ చదువు నారాయణ రెడ్డిలు, కాంగ్రెస్ నేతలు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలుకాగా, వేద పండితుల నడుమ పోచమ్మతో పాటు గ్రామ దేవతలను దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల రక్షణ కోసమే గ్రామ దేవతలు ప్రతిష్టించబడ్డాయన్నారు. అంతేకాకుండా గ్రామ దేవతల ఆశీస్సులు గ్రామ ప్రజలకుంటాయని అన్నారు.

-- మాజీ ఉప సర్పంచ్ కు సన్మానం...

వీణవంక మండలం బొంతుపల్లి గ్రామ ఉప సర్పంచ్ బావు సంపత్ పోచమ్మ గుడి నిర్మాణం పూర్తి బాధ్యతగా నిర్వర్తించినందుకు గ్రామస్థుల పక్షాన కార్యక్రమ నిర్వాహకులు సంపత్ ను శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు.

-- విరాళాలు...

బొంతుపల్లి గ్రామ విగ్రహ ప్రతిష్టకు నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ రూ. 50 వేలు, అదే గ్రామానికి చెందిన డాక్టర్ నారాయణ లక్షా 50 వేలు, మాజీ హైదరాబాద్ కార్పొరేటర్ నారాయణ రెడ్డి 50 వేలు, వీణవంక మండల కేంద్రానికి చెందిన పాడి ఉదయనందన్ రెడ్డి పక్షాన మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్, ప్రతినిధులు నారాయణ, ప్రభాకర్ లు 20,016 రూపాయలు ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, అతిథి బిల్డర్ రాకేష్ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.



## రైతుల భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి రెవెన్యూ సదస్సులు...

**-- జమ్మికుంట మండల తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి**

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

రైతుల భూ సమస్యల పరిష్కారానికే అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మండల తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తనుగుల గ్రామంలోని రైతు వేదికలో రెండవ రోజు భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం రూపొందించిందని, దీని ద్వారా ప్రతి రెవెన్యూ గ్రామంలో రైతు సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తెలిపారు. తనుగుల రైతు వేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు గ్రామంలోని రైతులు 123 దరఖాస్తులను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకట్ రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, గడ్డం శంకర్, ఎంపిఎస్ఓ, రెవిన్యూ సిబ్బంది, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ, మొక్కలు పంపిణి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం వన మహోత్సవంలో భాగంగా జమ్మికుంట పట్టణంలో పాత మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలో మొక్కలు నాటి, మెప్మా సంఘ సభ్యులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి మాట్లాడుతూ ఒక మార్పు అభివృద్ధి వైపు అనే నినాదంతో ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటి, సంరక్షించి పర్యావరణాన్ని సంరక్షించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు మొక్కలను రక్షిద్దామని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు నరేష్, వికాస్, టిపిబిఒ దీపిక, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు ఉస్మాన్ పాషా, కుమార్, రాజేందర్, మెప్మా సిఎల్ఆర్పిలు జ్యోతి, మంజుల, ఆర్పిలు, పారిశుద్ధ్య కార్మికులు, హరితహారం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఖరీఫ్ రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాలలో జమచేయాలి

**-- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కారదర్శి చెల్పూరి రాములు**

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

ఖరీఫ్ సీజన్ రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ముందస్తు వర్షాలు పడటంతో వానాకాలం పంటలు వేయడం ప్రారంభమైందని, రైతులకు పెట్టుబడికి డబ్బులు ఇప్పుడు అవసరం కాబట్టి తక్షణం రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేయాలని రాములు అన్నారు.



## ధర్మారం పిఏసిఎస్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని ధర్మారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవన నిర్మాణానికి ధర్మారం పిఎసిఎస్ చైర్మన్ కటంగూరి శ్రీకాంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడతల ప్రణవ్ బాబు నూతన భవనం నిర్మాణం కోసం ఎస్‌డిఆర్ఎఫ్ నిధుల నుండి రూ. 20 లక్షలు నిధులు కేటాయించడం జరిగింది. నూతన భవన నిర్మాణానికి నిధుల మంజూరీకి కృషి చేసిన ప్రణవ్ బాబుకు పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ కటంగూరు శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిలి, డైరెక్టర్లు పోల్నేని జగన్ రావు, పాత టిఆర్‌వి ప్రసాద్, మహేష్, భాస్కర్, మేడిపల్లి శ్రీనివాస్, పొన్నం రమణ, పూరెల్లి భద్రయ్య, బండి స్వరూప, చేనేత తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ పెండెం సర్వేశం, మాజీ సర్పంచ్ పైడిపల్లి ఆంజనేయులు, సీఈవో గిర్నిటి శ్రీనివాస్, సంఘం సభ్యులు, రైతులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ. 2,50,000 విరాళం...

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

శ్రీ సరస్వతి శిశు మందిర్ జమ్మికుంట ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి జమ్మికుంట పట్టణంలోని ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం జమ్మికుంట సమితి అధ్యక్షులు డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రూ. 2,50,000 చెక్కును అందజేశారు. డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి సరస్వతి మాత కృపా ఎల్లవేళలా ఉండాలని పాఠశాల సమితి ప్రబంధకారిణి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పాటుపడాలి

**- సింగరేణి ఆర్జీ I జి**
**ఎం డి.లలిత్ కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పాటు పడాలని సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో జిఎం కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం డి.లలిత్ కుమార్ హాజరై అధికారులు, ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో భూతాపం విపరీతంగా పెరిగిపోతున్నదని, దీని నివారణకు అధిక మొత్తంలో మొక్కలను నాటలని, అదేవిధంగా మనం పీల్చే గాలి, త్రాగే నీరు, పంచ భూతాలను మనం ఏ విధంగా కలుషితం చేస్తున్నామో ఒక్క సారి ఆలోచించుకొని, వాటిని మనం కలుషితం కాకుండా నివారించి పర్యావరణాన్ని, ప్రకృతిని మనం కాపాడుకోవాలని సూచించారు. సింగరేణి సంస్థ ద్వారా మొక్కలను నాటటమే కాకుండా వాటిని పునర్జీవం కూడా పోయటం జరుగుతుందని, సింగరేణి పరీవాహక ప్రాంతాలలో అత్యధిక శాతం మొక్కలను నాటటం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కుడా ప్లాస్టిక్ వాడటం తగ్గించి, పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎం క్వాలిటీ బైద్య, ఎన్విరాన్మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సిఎంఓఏఐ శ్రావణ్ కుమార్, ఎఐటియుసి ప్రతినిధి రాజు, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఇతర అధికారులు నాగేశ్వర్ రావు, దాసరి వెంకటేశ్వర్ రావు, ఆంజనేయులు, కుమార స్వామి, జితేందర్ సింగ్, సాయి ప్రసాద్, ధన లక్ష్మి ్మ బాయి, బీమా, వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ హనుమంత రావు, ఇతర అధికారులు, జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఇంటర్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జార్జిరెడ్డి పిడిఎస్‌యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రత్న నరేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలని, నిబంధనలు పాటించని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జార్జి రెడ్డి పిడిఎస్‌యు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కార్యాలయంలో అధికారులకు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం ఆఫీస్‌లోని ఇతర అధికారులు ఎవరు బాధ్యతాయుతంగా లేకపోవడంతో ఖాళీ కుర్చీకి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పిడిఎస్‌యు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నరేష్, కార్యదర్శి శివలు మాటాడుతూ తెలంగాణలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయినా కానీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు నిబంధనలు పాటించడం లేదని అన్నారు. నిబం ధనలు పాటించని ప్రైవేటు, కార్పోరేట్ విద్యా సంస్థలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నూతన విద్యా సంవత్సరంలో అయినా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి స్థాయిలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు అనుమతులు లేకుండా వేరు వేరు బిల్డింగులలో క్లాసులు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో త్రాగు నీరు కోసం మినరల్ వాటర్ వసతి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు వంటి కనీస వసతులు కల్పించాలని అన్నారు. సైన్స్ కోర్సు విద్యార్థులు అవసరాలకు తగిన విధంగా ప్రాక్టికల్స్ కోసం కెమికల్స్‌ను పూర్తి స్థాయిలో అదుబాటులో ఉంచాలని అన్నారు. ఒకేషనల్ కోర్సు విద్యార్థుల విద్యా అవసరాలకి తగిన విధంగా వర్క్ షాప్స్ వసతి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల అన్ని రకాల సమస్యలు సకాలంలో పరిష్కరించడానికి జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు దృష్టి కేంద్రీకరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఆయాన్, శ్రీరామ్ చరణ్, దేవేందర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## వైకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### -ఘనంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక ఐబీ ఆవరణలో వైకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఫౌండేషన్ సభ్యులు, మున్సిపల్ పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొని రక్తదానం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ నే నమ్ముకుని ముందుకు సాగుతున్న పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం అన్నయ్య గౌడ్ నివాసంలో జరిగిన జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేయించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైకే ఫౌండేషన్ బుర్ర బాపు గౌడ్, రాకేష్, యశ్వంత్, రాజయ్య, దేవేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## నగర ఇన్‌ఛార్జి కమిషనర్‌కు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



డివిజన్ల పునర్ విభజన అంశంకు సంబంధించి కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బెంద్రం రాజిరెడ్డి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నగర ఇన్‌ఛార్జి కమిషనర్, అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీకి గురువారం వినతి అంద జేశారు. శాంతినగర్,గౌతమీనగర్, ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీ, ప్రగతి నగర్, మాతంగి కాలనీలతో ఒక డివిజన్ ఏర్పాటు చేయాలని ఈ వినతి ద్వారా ఇన్‌ఛార్జి కమిషనర్‌ను కోరారు.

## ఘనంగా మడేలేశ్వర స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలోని రజక సోదరుల ఆరాధ్య దైవమైన మడేలేశ్వర స్వామి వారి నూతన మండపంలో రజక సంఘం ఆధ్వర్యంలో విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గురువారం వేద పండితుల మంత్రోత్సవాలతో మడేలేశ్వర స్వామి విగ్రహాల పునః ప్రతిష్టాపన ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు నగునూరి నారాయణ, ఉపాధ్యక్షులు నగునూరి శంకరయ్య,గంగిపెల్లి భూమయ్య, గంగిపెల్లి శ్రీనివాస్,గంగిపెల్లి శంకరయ్య,ముక్కెర శ్రీనివాస్, రాజయ్య, లక్ష్మినారాయణ,అంజి, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## పర్యావరణ హితానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



పర్యావరణ హితానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సింగరేణి ఆర్జీ 2 అఫిషియేటింగ్ జిఎం ఎం.రాముడు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో జిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం అందించిన పర్యావరణ దినోత్సవ సందేహాన్ని వినిపించారు. వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ మహేందర్, అధికారుల సంఘం వైస్ ప్రెసిడెంట్ పాల నరేష్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, పర్యావరణ అధికారి సురేష్ బాబు, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బదోపాధ్యాయ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జే.సునీతా, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఓసిపి 3 పర్యావరణ అధికారి వేణుకుమార్, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమాం, ఐటీ ప్రోగ్రామర్ అశ్వని, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2 ఎన్‌సిఓఏ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:






సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని యైటింక్లయిన్‌కాలనీ ఎన్‌సిఓఏ క్లబ్ నూతన కార్యవర్గంను గురువారం ఎన్నుకున్నారు. సెక్రటరీగా ఎస్.సంతోష్ కుమార్, జూనియర్ సెక్రటరీగా ఎస్. ఈశ్వర్ రెడ్డి, ట్రెజరర్‌గా బిటి.మురళీకృష్ణ, కల్చరల్ సెక్రటరీగా ఎం.జనార్ధన్, స్పోర్ట్స్ సెక్రటరీగా ఎ.నర్సింహమూర్తి, లేడీస్ రిప్రెజెంటేటివ్‌గా ఎం.అశ్విని ఎన్నికయ్యారు.

## తబితాలో కోలేటి జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండంలోని తబితా ఆశ్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలను మద్ది అన్వేష్ ఆధ్వర్యంలోగురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు పంచారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కృష్ణమూర్తి తదితరులున్నారు.

# కొండగట్టు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### పెళ్లి బృందం కారు ని ఢీకొన్న డీసీఎం వ్యాన్
### నాలుగు నెలల చిన్నారి మృతి
### ఆరుగురికి తీవ్ర గాయాలు
### నవ వరుడుకి గాయాలతో నిలిచిన పెళ్లి వేడుకలు











**మల్యాల, ప్రభాతవార్త** కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల మండలం కొండగట్టు దిగువ స్టేజీ సమీపంలో గురువారం తెల్లవారుజాము మూడున్నర ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నాలుగు నెలల చిన్నారి మృతి చెందగా మరో ఆరుగురు తీవ్ర గాయాల పాలయ్యారు, పోలీసులు స్థానికులు ద్వారా తెలిసిన వివరాల మేరకు, మహారాష్ట్ర లోని నాందేడ్ చెక్ దేవాడి ప్రాంతం కు చెందిన పెళ్లి బృందం బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో జరిగే పెళ్లి కార్యక్రమానికి నవ వరుడు మెట్కర్ మహేష్ తో పాటు వారి బంధువులు మరో ఆరుగురు తో కలిసి ఎర్టిగా కారులో బయలుదేరారు, వీరు గురువారం తెల్లవారుజాము కొండగట్టు పంచముఖ హనుమాన్ సమీపంలో ఎదురుగా అతివేగంగా మామిడికాయల లోడ్ తో వస్తున్న డీసీఎం వ్యాన్ డి కొనడం తో కారు ముందు భాగం నుజ్జు నజ్జయింది, ఈ ప్రమాదంలో రుద్ర అనే నాలుగు మాసాల బాలుడు అక్కడికక్కడే మృతి చెందగా, నవ వరుడు మెట్కార్ మహేష్ తో పాటు కారు డ్రైవర్ క్రాం చందు తోపాటు అందులో ప్రయాణిస్తున్న వాగ్మరి దినేష్, సీతారో దంపతులు, పొడల్లే లింగమ్మ అలియాస్ సోనాలి, వాగ్నేనిఆ మారీ భాయి , చిన్నారి కార్తీక్ లు తీవ్రంగా గాయపడ్డారు, దీంతో హుజురాబాద్లో మహేష్ కు జరగవలసిన వివాహం నిలిచిపోయింది, కాగా, సంఘటన సమాచారం తెలుసుకున్న స్థానికులు పోలీసులు వెంటనే 108 అంబులెన్స్ లో జగిత్యాల ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించారు, సంఘటన స్థలానికి మల్యాల సిఐ నీలం రవి ఎస్ఐ నరేష్ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు




## కొండగట్టు అంజన్న ఆలయంలో విజిలెన్స్ తనిఖీలు

*మల్యాల, ప్రభాతవార్త*

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండ గట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లో గురువారం విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారుల బృందం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించింది, ఆరుగురు బృన్దద గల విజిలెన్స్ అధికారులు ఆలయంలో ప్రసాద తయారీ కేంద్రం, నిర్వహణ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు, ఈ సందర్భంగా లడ్డు ప్రసాదాల తయారీ లో వినియోగిస్తున్న వస్తువులు, సరఫరాకు టెండర్, లడ్డు తయారీ, లడ్డు పరిమాణం, తదితర అంశాలపై అధికారులు తనిఖీలు నిర్వహించారు, అంతేకాకుండా లడ్డు పులిహోర తయారీ సామాగ్రి నిల్వలు స్టాక్ రిజిస్టర్ లను కూడా వారు పరిశీలించారు, ఈ సందర్భంగా లడ్డు ప్రసాదాల ఇన్చార్జి అధికారి శ్రీనివాస్ ఆలయ సూపర్డెంట్ చంద్రశేఖర్ సమక్షంలో పలు తనిఖీలు విచారణ జరిపి వెళ్లిపోయినట్లు తెలిసింది, కాగా ఆలయంలో విజిలెన్స్ అధికారులు కేవలం లడ్డు ప్రసాదం విభాగంపై ఆకస్మికంగా తనిఖీలు చేపట్టడంతో , ఆలయంలో విజిలెన్స్ దాడులు నిర్వహించడంపై వివిధ శాఖల అధికారులలో కలవరం మొదలైంది

## ఘనంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

### 38 మంది యువకుల రక్తదానం



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు ఘనంగా ఈ మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 38 మంది రక్తదానం చేసి కరీంనగర్ ఆయుష్ రక్తనిధికి అందించారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భగవంతుని ఆశీస్సులతో భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి స్తున్నట్లు తెలిపారు. వారి సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ గుర్రం నీరజ, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగన్న, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, కడారి శంకర్, జక్కుల అనిల్, చుప్ప శ్రీనివాస్, పత్తిపాక నరేశ్, సత్తు శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, పెరుమాండ్ల రవీందర్, మారం శ్రీనివాస్ యాదవ్, కళ్లెం రవీందర్ రెడ్డి, ఈర్ల స్వామి, నల్లాల అఖిల్, కొత్తూరు అజయ్, ఒరుగుల శేఖర్, సముద్రాల మల్లేశం, కనుమల్ల రాజశేఖర్, గుంటి స్వరూప, చిలుముల స్వప్న, బత్తిని తిరుపతి, కళ్యాణం శ్రీనివాస్, గుర్రం రాజేందర్ రెడ్డి వలిఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సంఖ్య పెంచేందుకు కదిలిన యంత్రాంగం..

### ప్రభాతవార్తకు స్పందన



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందనే విషయాన్ని ప్రభాతవార్త వెలుగులోకి తేవడంతో అధికార యంత్రం మేల్కొంది ఈ మేరకు ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యలు పెంచే దిశగా అధికారులు కసరత్తు చేపట్టారు వార్త దినపత్రికలో ఈనెల 4న బుధవారం రోజున నేను ఫోను డాడీ.... సర్కారు బడికి.. అనే శీర్షికన వార్త ప్రచురితం కావడంతో అధికార యంత్రం మేల్కొంది ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారి పి మోహన్ అధ్యక్షతన నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో వేణుగోపాలరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యను తప్పకుండా పెంచాలని ప్రాథమిక ప్రాథమికోన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు మండల పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు వార్త లో పరిశుద్ధమైన కథనాన్ని వారు పలుమార్లు నొక్కి వక్కానిస్తూ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

*గంగాధర,ప్రభాత వార్త.*



.మండలం కేంద్రం లోని మధురనగర్ చౌరస్తా లో గురువారం రోజున చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకు కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.మండలం లోని అన్ని గ్రామాలలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించరు. కొండన్న పల్లె సహస్ర లింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కి ఫలాపంచ అమృతలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించరు.ఎమ్మెల్యే ప్రజా కార్యాలయం లో మహిళా విభాగం ఆధ్వర్యంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.పాల్గొన్నారు

## ప్లాస్టిక్ నిర్మూలన, మొక్కల పెంపకం అందరి బాధ్యత

### ఫారెస్ట్ రేంజ్ అధికారి గులాం మొహినొద్దీన్

**మల్యాల, ప్రభాతవార్త** మానవాళి మనుగడకు ప్లాస్టిక్ నివారించి, పర్యావరణాన్ని కాపా డవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కొడిమ్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి గులాం మొహీనుద్దీన్ అన్నారు, గురువారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఫారెస్ట్ పరిసర ప్రాంతాలలోప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ పరిసరాలలో ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయాలని, ఈ మేరకు వ్యర్థ ప్లాస్టిక్ ను అటవీ సిబ్బంది ఆధ్వర్యంలో సేకరించారు, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు బాధ్యత వహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, అనంతరం పలుచోట్ల కొండగట్టు ఆలయ అధికారులతో కలిసి మొక్కలను నాటారు, కార్యక్రమంలో డిప్యూటీ రేంజి అధికారి మోనిక, కొండగట్టు ఓబులాపూర్, ఫారెస్ట్ బీట్ అధికారులు ప్రవీణ్ కుమార్, వజీమ్ తో పాటు కొడిమ్యాల అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు,



## అనాధ ఆశ్రమంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**రామడుగు ప్రభాతవార్త,** చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జన్మదినం వేడుకలనురామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కటింగ్ చేసి వెలిచాల గ్రామంలోని స్పందన ఆనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భగవంతుని ఆశీస్సులతో భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. వారి సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ గంగాభవాని పార్వతి రాజరాజేశ్వరుని కళ్యాణం

### -దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
### -కళ్యాణాన్ని తిలకించి తరించిన భక్తులు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలోని మూలవాగులో కొలువైన శ్రీ గంగాభవాని దేవాలయంలో గంగ పుత్రుల ఆధ్వర్యంలో గురువారం శ్రీ గంగా భవాని పార్వతి రాజరాజేశ్వర స్వామి కళ్యాణం కన్నుల పండుగగా అత్యంత వైభవోపేతంగా అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య స్వామి అమ్మవారికి ఉత్సవ విగ్రహాలకు కళ్యాణాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం గంగమ్మ తల్లికి కళ్యాణం తో పాటు బోనాలు సమర్పించి ఈ ప్రాంత ప్రజలందరూ పాడిపంటలతో ఆరోగ్యంతో ఉండాలని వర్షాలతో నీటి ఎద్దడి లేకుండా చూడాలని గంగపుత్రులు మొక్కును చెల్లించుకు న్నారు. ఈ కళ్యాణ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలందరికీ మంచి జరగాలని వర్షాలతో పంటలు సమృద్ధిగా కురవాలని గంగాభవాని తల్లి దయతో వేములవాడ పట్టణ అభివృద్ధికి నేను సిద్ధంగా ఉన్నానని, గంగమ్మ గుడికి వెళ్లే రహదారి బాగోలేదని, బ్రిడ్జి నిర్మాణానికి కట్టుబడి ఉన్నానని, త్వరలోనే నిధులు మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణం చేపిస్తానని హామీ ఇచ్చారు. గుడి చుట్టూ మురుగునీరు చేరుతుందని ఆ మూర్గునీరును తరలించే దిశగా, ఏర్పాట్లు చేపట్టా మని త్వరలోనే ఆ ప్రక్రియ కూడా పూర్తవు తుందని, గంగాభవాని గుడికి వచ్చే భక్తులకు గంగపుత్రులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందే విధంగా అన్ని ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. గంగా





భవాని కళ్యాణాన్ని తిలకించేందుకు విచ్చేసిన గంగపుత్ర కుల బాంధవులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గంగపుత్ర సంఘం నాయకులు సకల ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు కూర పరిషయ్య, సొసైటీ సంఘం అధ్యక్షులు పంపరి శంకర్, కూర దేవయ్య, పంపరి దేవయ్య, పంపరి అశోక్, కూర పరిషయ్యా, పూస రమేష్, కూర లక్ష్మణ్, పంపరి గోపాల్, పంపరి అంజయ్య, కూర అనిల్, దివిటి శంకర్, దివిటి గణేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా ప్రభుత్వంలో పేదవారి సొంత ఇంటి కల నెరవేరుతుంది

కొనరావుపేట - ప్రభాతవార్త:



ప్రజా ప్రభుత్వంలో పేదవారి సొంత ఇంటి కళ నెరవేరుతుంది అని మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్ అన్నారు.మండలంలోని మల్కాపేటగ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండ లంలోని అన్ని గ్రామాలలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస లక్ష్యమని ఎన్నికలముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కర్రోళ్ల భాస్కర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోర్ర రవీందర్, పాకాల వినయ్ గౌడ్, కార్తీక్ గౌడ్, బోయిన దేవరాజు, కుంట వెంకటేష్ ఎదురుగట్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మానాల అడవుల్లో విత్తన బంతులు విసిరిన ప్రకృతి ప్రేమికుడు

### -అక్రమనకు గురైన అడవులను స్వాధీనం చేసుకొని హద్దులను నియమించాలి
### - ప్రకృతి ప్రకాష్

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని , చెట్ల క్రింద రాలిపడ్డ దాదాపు 15 వేల అల్లనేరేడు విత్తనాలను సేకరించి మట్టితో విత్తన బంతులు తయారుచేసి వాటిని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల అడవి గుట్టలో ఈరోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంట వరకు అడవి అంత తిరుగుతూ విత్తనాలు వెదజల్లు తు విత్తనబంతులను విసిరాడు , ప్రకాష్ మాట్లాడుతూ అడవి గుట్టలకు భద్రత కరువైందని గత 15 సంవత్సరాల క్రితం అడవి గుట్టల హద్దుల కొలతల ప్రకారం అడవి గుట్టలకు హద్దులను నియమించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.సకల జీవజాతికి జీవం చెట్లు అన్నాడు. చెట్లు గుట్టలు లేకుంటే జీవజాతి ఈ నేలపై జీవించలేదన్నారు. మనుషులు లేకుంటే చెట్లు జీవిస్తాయి కానీ చెట్లు లేకుంటే మనుషులు జీవజాతి జీవించలేదని చెట్లే మనకు భావితరాలకు ప్రాణమన్నాడు. 22 సంవత్సరాలుగా 18 లక్షల విత్తనాలు విత్తన బంతులను, లింగంపేట, రుద్రంగి, చందుర్తి, నూకలమర్రి, మానాల, అక్క పెల్లి, సివంగలపల్లి, గంభీరావుపేట, రాజన్న సిరిసిల్ల జిల్లాలతో పాటు, జగిత్యాల జిల్లాలోని సారంగాపూర్, బీర్పూర్, కొండగట్టు అడవులలో డ్రోన్ల ద్వారా వెదజల్లినాను అన్నారు, ఈ సంవత్సరం వర్షాకాలం లో ఆరు లక్షల పండ్లవిత్తనాలను అడవులకు అందించాలనే లక్ష్యంతో చెట్ల కింద రాలిపడ్డ అల్లనేరేడు పండ్లతో పాటు చింత గింజలు సీతాఫల్ మామిడి పులిచింత వేప విత్తనాలను సేకరించి తన కుటుంబం తో కలిసి మట్టితో విత్తన బంతులు తయారు చేశారు. తాజాగా చెట్ల కింద రాలిన అల్లనేరేడు విత్తనాలను మొదటగా జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా మానాల అడవుల్లో విసిరాడు, గత పది సంవత్సరాల క్రితం ఉన్న అడవులన్ని వ్యవసాయ భూములుగా మారాయని అడవులను నరికివేసి పట్ట భూములుగా చేసుకున్నారని మళ్లీ ఆ భూములను గత 15 సంవత్సరాల క్రితం అడవి గుట్టల కొలతల ప్రకారం హద్దులను నియమించి అక్రమనకు గురైన అడవులను స్వాధీనం చేసుకొని రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న అన్ని అడవి గుట్టలకు కంచెలను నియమించాలని కోరారు. అడవులకు వెళ్లే దారులలో సోలార్ తో కూడిన సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అడవి గుట్టలకు భద్రత కరువైందని అక్రమనకు గురైన అడవి గుట్టలను చూస్తే గుండె తరుక్కుపోతుందని రాజన్న సిరిసిల్ల జిల్లాలతో పాటు తెలంగాణలో ఉన్నటువంటి అన్ని అడవి గుట్టలకు హద్దులను నియమించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకృతి ప్రకాష్ కోరారు.

## పర్యావరణాన్ని కాపాడాలి.. మొక్కలు నాటాలి

### -ఎంపీడీవో శంకర్ రెడ్డి

కొనరావుపేట ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో శంకర్ రెడ్డి అన్నారు గురువారం మండలంలోని వెంకటాపుపేట గ్రామంలో ప్రకృతి వనములో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు ప్రగతికి మెట్లు అని చెట్లు లేకపోతే జీవం లేదని ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎ పి ఓ శ్రీనివాస్ పంచా యతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

## నర్సింగాపూర్, లింగంపేట గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు

చందుర్తి జూన్ 5 ప్రభాతవార్త:

చందుర్తి మండలం నర్సింగాపూర్, లింగంపేట గ్రామాల్లో గురువారం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు, ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. చందుర్తి మండలంలో నర్సింగాపూర్,లింగంపేట గ్రామాల్లో నిర్వహించిన భూభారతి సదస్సులకు భారీ స్పందన లభించింది, తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సింగాపూర్ లో 47, లింగంపేటలో 51 వివిధ భూ సమస్యలపై మొత్తం 98 దరఖాస్తులను స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహ సిల్దార్ శ్రీలత,ఆర్ఐలు శ్రీని వాస్, మహేం దర్, రెవెన్యూ సిబ్బంది కార్తీక్, తిరుపతి,హరీష్, శివ,సురేష్ పాల్గొన్నారు.



# రైతులకు న్యాయం చేయాలి

### భూభారతిలో తహసిల్దార్ కు వినతి

చందుర్తి జూన్ 5 ప్రభాత వార్త:

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, కాలువ నిర్మాణంలో భాగంగా రైతులకు చెందిన వ్యవసాయ భూములను రెండుసార్లు తొలగించడం జరిగిందని తద్వారా రైతులకు నష్టం వాటిల్లుతుందని వెంటనే ఇట్టి భూములను సవరించాలని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతులు భూభారతి సదస్సులో తాహసిల్దార్ శ్రీనివాస్ కు గురువారం వినతి పత్రం అందజేశారు, ఎల్లంపల్లి ప్రాజెక్టు భూ సేకరణలో జరిగిన తప్పిదాలపై తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు, నాయకులు భైరగోని రమేష్, మరాటి మల్లిక్, ఎల్లారెడ్డి, సంపునూరి మల్లేశం గౌడ్, ఎర్రం శ్రీమన్నారాయణ, దామోదర్, మురళి తదితరులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు, ఎల్లంపల్లి ప్రాజెక్టులో నష్టపరిహారం పొందకుండా రైతుల పాస్ బుక్కుల్లో అధికారుల తప్పిదంతో భూమి తొలగించారని అనేకసార్లు రెవెన్యూ కార్యాలానికి వెళ్లిన సమస్య పరిష్కారం కావడం లేదన్నారు, ఇప్పటికైనా భూములను సరిచేసి రైతులకు న్యాయం చేయాలన్నారు.

## చందుర్తిలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

చందుర్తి జూన్ 5 ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యా యురాలు సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు.ఇందుకోసం ఎక్కువ స్థాయిలో మొక్కలు నాటి వాటిని సంరక్షి ం చాలన్నారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, ప్రసాద్, నరేష్, మమ స్వప్న, భూజ్యోతి పాల్గొన్నారు.



# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

## రాష్ట్ర మంత్రులకు లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ వినతి

మంథని -ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 50 వేల మందికి పైగా ఉన్న న్యాయవాదులు ఎదుర్కొం టున్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ గురువారం లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇనుముల సత్య నారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి లకు లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ న్యాయవాదుల బృందం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఈ మేరకు 50 వేల మంది పైగా న్యాయవాదులు మరియు వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో పేర్కొన్న 10 లక్షల వరకు హెల్త్ కార్డులు వెంటనే పునరుద్ధరణ చేయాలని కోరారు.అదేవిధంగా జూనియర్ న్యాయవాదులకు రూ.5వేలు స్టైఫండ్ ఇవ్వాలని,అలాగే నోటరి నోటిఫికేషన్ విడుదల చేయాలని, న్యాయ వాదులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయా లని, నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న హైకోర్టు ప్రాంగణంలో దివ్యాంగులైన న్యాయవాదులకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, దివ్యాంగుల చట్టం 2016 మేరకు హైకోర్టు ప్రాంగణంలో తగు సౌకర్యాలు ఏర్పాటు చేయా లని,వివిధ న్యాయవాదుల సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ జాతీయ ప్రధానకార్యదర్శి పొన్నం రవీందర్,రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆలె నర్సింహా, హైకోర్టు సీనియర్ న్యాయ వాదులు ఆంటోనీ రెడ్డి, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న కోడేలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలోనీ కోడెలకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వాటికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని రాజన్న ఆలయ గోశాలను గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాల ఆవరణలో పారిశుధ్య పనులు నిర్వహించుటకు అదనముగా వర్కర్లను నియమించుటకు ఉద్యోగ ప్రకటన జారీ చేశామని,కోడెల సంరక్షణకు పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకోవాలని,పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని పనులు చేయించాలని పేర్కొన్నారు.కోడెలకు అందిస్తున్న వైద్య చికిత్స వివరాలను వైద్యుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గోశాలలో నిర్వహిస్తున్న షెడ్ల నిర్మాణ పనులను స్వయంగా తిరిగి పరిశీలించి గోశాల ఆవరణను ఎల్లప్పుడూ శుభ్రం ఉంచాలని, కోడెలకు మెరుగైన దాణా, పచ్చి గడ్డి, తాగు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి, పశు వైద్యులు, విశ్వహిందు పరిషత్ సభ్యులు రాధాకిషన్ రెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పట్టణ కార్యదర్శిగా బచ్చు వంశీకృష్ణ నియామకం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ వేముల వాడ పట్టణ కార్యదర్శిగా బచ్చు వంశీకృష్ణ కు నియామక పత్రాన్ని అందజేసిన పట్టణ అధ్యక్షులు డా. రాపెల్లి శ్రీధర్.. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ పార్టీలో జాయిన్ అయినప్పటి నుంచి ఉత్సాహంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న బచ్చు వంశీకృష్ణకు గురువారం బిజెపి పట్టణ కార్యదర్శిగా నియమించడం జరిగిందని తెలియజేశారు. నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా బచ్చు వంశీకృష్ణ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ కు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కు రాజన్న సిరిసిల్ల కాషాయ దళపతి ప్రతాప రామకృష్ణ కు పార్టీ సీనియర్ నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియ జేశారు. బిజెపి పార్టీ బలోపేతానికి అంకిత భావంతో సాయ శక్తుల కృషి చేస్తానని తెలియజేశారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బాల్యమిత్రులు

ఓదెల ప్రభాతవార్త:



చిన్ననాటి కాలంలో వారితో పాటు చదువుకున్న మిత్రుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి తోటి విద్యార్థులు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. పొత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో వారితోపాటు విద్యను అభ్యసించిన ఎనగందుల రాజు ఇటీవల మల్లయ్య పల్లె గ్రామంలో గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో అప్పట్లో రాజు తో చదువుకున్న మిత్రులందరూ రాజు కుమార్తె పేరు మీద ఉన్నత చదువులు కొరకు రూ. 25000 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడిదుల రవి గుండ్లపల్లి శ్రీనివాస్ వంగ కుమార్ గడ్డం ఉపేందర్ ఐలయ్య రవి పాల్గొన్నారు

## ట్రైనీ ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుల్స్‌ను తక్షణం సస్పెండ్ చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సైదాపూర్ మండలంలో దళిత ఎస్సీ మాదిగ కులానికి చెందిన బత్తుల మహేందర్‌ను అకారణంగా కులం పేరుతో దూషించి కొట్టిన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేసి, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, వారిని ఉద్యోగాల నుండి తొలగించాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, సీనియర్ అడ్వకేట్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్ డిమాండ్ చేశారు. గత నెల 8వ తేదీన బత్తుల మహేందర్‌ను విధి నిర్వహణలో భాగంగా తనిఖీలు చేస్తున్న ట్రైనీ ఎస్ఐ భార్గవ్, కానిస్టేబుళ్లు ఆకాష్, అజయ్‌లు, వాహనాన్ని నిలిపి తనిఖీలు చేసి, వివరాలు తెలుసుకున్నారని, ఈ క్రమంలో బత్తుల మహేందర్‌కు తాను పనిచేస్తున్న కూల్ డ్రింక్ షాప్‌లో యజమాని నుంచి ఫోన్ రావడంతో ఫోన్లో మాట్లాడారని, తన ముందు ఫోన్లో మాట్లాడుతావా అని అక్కసుతో కులం పేరుతో తిడుతూ అకారణంగా దూషించి, కొట్టడమే కాక విధులకు అడ్డువస్తున్నారన్న కారణంగా దెబ్బలు తిన్న బత్తుల మహేందర్‌పైనే, పోలీసులు కేసు నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే ట్రైనీ ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని ఉద్యోగాల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. .

# మంథని వార్త

## మంథనిలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

మంథని ప్రభాతవార్త:



వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక తో పాటు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మంథని ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆధ్వర్యములో మొక్కలు నాటారు. అనంతరం ర్యాలీ నిర్వహించి తదుపరి రావుల చెరువు వద్ద ప్లాస్టిక్ వస్తువులను చెత్త ను తొలగించి చెరువును శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమములో తాసిల్దార్, ఎస్ఐ, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టిఓ కార్యాలయ ఉద్యోగులపై ఆరోపణలు అవాస్తవం

మంథని ప్రభాతవార్త:



మంథని ఎస్ టి ఓ కార్యాలయంలో పెన్షన్ దారులు ఫైలలు ఇవ్వనిదే ఆన్ లైన్ చేయడం లేదని ఉద్యోగులు, అధికారిణి పై గుర్రెంకల సురేష్ అనే వ్యక్తి వివిధ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనను తమ సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంథని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మారుపాక సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి టి. విజయ్ కుమార్, ప్రతినిధులు చందుపట్ల సుధాకర్ రెడ్డి, ఖాజా నాయిమోద్దీన్, కొమరోజు శ్రీనివాస్, కుక్కడపు రామయ్యలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని ఎస్ టి ఓ కార్యాలయంలో పని చేస్తున్న అధికారిణి, ఉద్యోగులు పెన్షన్ దారులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా నిబంధన ప్రకారం పనులు చేసి పెడుతున్నారని స్పష్టం చేశారు. ఏదైనా కారణంగా పనులు చేయడంలో ఆలస్యం జరిగితే ఈ విషయాన్ని ఎస్టీఓ దృష్టికి తీసుకువెళ్తే వారు కార్యాలయ నిబంధనకు స్పందించి తమ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. నిబద్ధతతో పనిచేస్తున్న ఎస్ టి ఓ కార్యాలయ ఉద్యోగులపై అసత్య ఆరోపణలు చేస్తూ ఇబ్బందుల గురి చేయడం సరికాదన్నారు. ఇలాంటి అసత్య ఆరోపణలు తాము ఖండిస్తున్నామన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన

మంథని రూరల్ ప్రభాతవార్త:

రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు యువ నాయకులు శ్రీను బాబు ఆదేశాల మేరకు బిట్టుపల్లి లో సిఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరైన 5 లక్షల సీసీ రోడ్డుకు గ్రామ శాఖ అధ్యక్షుడు పోగుల మహేందర్ గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని, భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. గురువారం వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట రైతు వేదికలో ఏర్పాటుచేసిన రెవెన్యూ భూ సదస్సు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వినియోగించుకొని జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, వీటి ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను, రైతుల భూసమస్యల దరఖాస్తులను పరిశీలించారు.ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు..మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని ,సాదా బైనమా దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉంటే పంచనామా నిర్వహించి స్థానికంగా విచారణ చేసి వారికి పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టి భూ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అబుబాకర్ , సంబంధిత అధికారులు, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలి

### నేటి నుండి బడిబాట కార్యక్రమం

### జిల్లా విద్యాధికారి రాము

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



నేటి నుండి నిర్వహించే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా విద్యాధికారి రాము పేర్కొన్నారు, సందర్భంగా మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా కమ్యూనికేట్ చేసిన ఎస్పీడీ ఉత్తర్వుల ప్రకారం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం,విద్యాశాఖ అధికారి సూచనలను అనుసరించి సమస్త మండల విద్యాధికారులకు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లకు, ప్రధానోపాధ్యాయులకు తెలియజేయునది ఏమనగా ఈనెల 6 నుండి 11 వరకు ఉత్తర్వులలోని షెడ్యూల్ ప్రకారం ఇచ్చిన మార్గదర్శకాల అనుగుణంగా "గ్రామసభ "తో ప్రారంభించుకొని 11వ తేదీ నాటి సమావేశం తో బడిబాట కార్యక్రమాన్ని ముగించటం. కార్యక్రమానికి సంబంధించి ప్రతిరోజు నిర్వహించే కార్యక్రమాల వివరాలు( గ్రామ సభలు, విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అప్డేషన్, ప్రచార సాధనాలు, సహకరించిన వారి వివరాలు ,డోర్ టు డోర్ సర్వే వివరాలు ,అంగన్వాడి 5సం" నిండిన వయసు గల పిల్లల వివరాలు ,తల్లిదండ్రులకు పాఠశాలలపై అవగాహన కల్పించిన వివరాలు అన్నింటిని రోజువారిగా చేపట్టిన కార్యక్రమాల మినిట్స్ ను "బడిబాట రిజిస్టర్ "ఏర్పాటు చేసుకొని అందులో నమోదు చేస్తూ సంబంధిత ఎక్సెల్ స్ప్రెడ్ సీటులో లో ఎంటర్ చేయాలి..అదే విధంగా మరియు ఉల్లాసులో డ్రాప్ అవుట్సును మరి నిరక్షరాస్యులను గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వండి.టెక్స్ట్ బుక్స్ , నోట్ బుక్స్ మరియు ఏకరూప దుస్తు లను సిద్ధంగా ఉంచుకొని విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలి. సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు బడిబాటకు సంబంధించినటువంటి కార్యక్రమాల వివరాలు ,డాటా రోజువారిగా సరియగు సమాచారాన్ని ఇచ్చి డాటాను రోజూ అప్డేషన్ చేయాలి. పాఠశాలల్లో గణనీయమైనటువంటి నమోదును సాధించేలా బడిబాటను విజయవంతం చేసేలా అందరి సహకారంతో కృషి చేయాలని సూచించారు ఈనెల 12న రోజున పండుగ వాతావరణంలో తలిదండ్రుల సమావేశం కూడా ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు

## కొలనూర్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన డిపిఓ

**ఓదెల ప్రభాతవార్త:**

ఓదెల మండలము కొలనూరు గ్రామ పంచాయతీని గురువారం ఆకస్మిక తనఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యనఖీ లో భాగంగా గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలన,స్మశాన వాటిక, నర్సరీ అలాగే సిగ్రీగెషన్ షెడ్డు ను తనఖీ చేసినారు.ఈ సందర్భముగా డి. పి. ఓ మాట్లాడుతూ నిత్యం గ్రామములో పారిశుధ్య కార్యక్రమము చేపట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని అలాగే నియమ నిబంధనల ప్రకారము రికార్డులు మెంటను చేయాలనీ తెలిపినారు అదేవిధంగాప్రపంచ పర్యావరణ దినోత్సవమును పురస్కరించుకొని మొక్కలు నాటారు ఈ కార్యక్రమములో ఎంపీఓ ఎండి. షబ్బీర్ పాష, పంచాయతీ కార్యదర్శి కె శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బట్ట సంచులనే వాడాలి

### పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ కవర్లను కాకుండా బట్ట సంచులను వాడాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ సూచించారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పట్టణ వ్యాపార, వర్తక యాజమాన్లతో సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై భాగ్యలక్ష్మి ్మ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ వారి ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెరుగుతున్న కాలుష్యానికి అనుగుణంగా పెద్దపల్లి పట్టణంలో సింగిల్ న్యూస్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించడం జరిగిందని. ప్రజలను నిత్యవసర సరుకులకు బట్టసంచులను వెంట తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి ్మ బయో టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి రాజ్ కుమార్ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా ఏర్పాట్లు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

బక్రీద్ పండగ సందర్భంగా ఈద్గా వద్ద ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా ఏర్పాట్లు చేస్తున్న పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. చందపల్లి రోడ్డులో గల ఈద్గాను గురువారం ఆయన సందర్శించి, శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈద్గా వద్ద శానిటేషన్, షామియానా, త్రాగునీరు, ఇతరత్రా అన్ని ఏర్పాట్లు మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మతసామరస్యంతో చక్కటి వాతావరణంలో పండుగ జరుపుకోవాలని, ముస్లిం సోదర సోదరమణులకు ముందస్తుగా బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రుద్రంగిలో ఘనంగా పోచమ్మ బోనాలు

**రుద్రంగి ప్రభాతవార్త :**

రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘంతో పాటు పలువురు కుల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం గ్రామదేవత పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ.. ప్రతి ఏటా పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ అన్నారు. బోనం ఎత్తుకొని ఆట పాటలతో నృత్యాలు చేస్తూబైండ్లోల్లా ఆటపాటలతో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి పోచత్మల్లికి సమర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంక్షేమ కుల సంసభ్యులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



## కారు బోల్తా ..తప్పిన ప్రమాదం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న గోడకు ఢీకొని బోల్తాపడటంతో కారు లోని బెలూన్‌లు తెరుచుకోవడంతో త్రుటిలో ప్రాణాపాయం తప్పింది.జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారిపై గురువారం మధ్యాహ్నం ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెనుగుమట్ల గ్రామానికి చెందిన కమలాకర్ రావు జగిత్యాల నుండి వెనుగుమట్లకు వెళుతుండగా శ్రీరాములపల్లి బస్టాండ్ వద్ద కాదు అదుపుతప్పి పల్టీలు కొట్టుకుంటూ రోడ్డు పక్కన ఉన్న హోటల్ గోడకు ఢీకొని బోల్తా పడింది. కారు ఎక్సెల్ రాడు విరిగి టైరు ఎగిరిపోయింది.బోల్తా పడిన కారులో బెలూన్ ఓపెన్ కావడంతో అందులో ప్రయాణిస్తున్న కమలాకర్ రావు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.నిత్యం ప్రజలు ఉండే బస్టాండ్ ప్రాంతం లో ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

## జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థిని

**చందుర్తి జూన్ 5 ప్రభాతవార్త:**



చందుర్తి మండలం మల్యాల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని శ్రీధర్ల దీక్షి త 9వ తరగతి విద్యార్థిని జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైంది, జాతీయ ప్రతిభ స్కాలర్షిప్ పరీక్షల్లో దీక్షి త ప్రతిభ కనబరచడంతో జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైంది, నాలుగు సంవ త్సరాల వరకు సంవత్సరానికి 12000 స్కాలర్షిప్ వస్తుందని ఉపాధ్యాయులు తెలి పారు. జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## అభివృద్ధి పనుల కోసం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణ ఐఎంఎ భవనంలో గురువారం అభివృద్ధి పనుల భూమిపూజ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొనీ ఐఎంఏ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ జి హేమంత్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ కోశాధికారి సుధీర్ కుమార్ ఉన్నారు.

## విద్యార్థికి కృష్ణవేణి వికాస్ కళాశాల చైర్మన్ ఆర్థిక సహాయం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని కృష్ణ వేణి వికాస్ జూనియర్ కళాశా లలో చదువు తున్న రాచపల్లి మోక్షి త్ జెఈఈ అడ్వాన్స్డ్ ఫలి తాల్లో 2835వ ర్యాంక్ సాధించాడు. అతని పై చదువుల నేపథ్యంలో పేద రికం అడ్డు కాకూడదు అనే ఆలోచనతో కళాశాల చైర్మన్ నాగండ్ల రవి కుమార్ 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ కళాశాల ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకన్న, లెక్చరర్లు, జేఈఈ అడ్వాన్స్డ్ 2025 ఆల్ ఇండియా ర్యాంకర్ మోక్షి త్ మాతృమూర్తి పాల్గొ న్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

**-భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

బీర్‌పూర్-ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో జరుగుతున్న భూభారతి సదస్సును జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. గురువారం బీర్పూర్ మండలం నర్సింహులపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాలలో రెవెన్యూ అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించామని భూభారతి సమస్యల ఆర్జీలు స్వీకరించామన్నారు. ఆయా సదస్సులో వచ్చిన దరఖాస్తులు రెవెన్యూ అధికారులు పరిష్కరిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని భూ సమస్యలు ఉన్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సు కు హాజరై దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు



ప్రజల దరఖాస్తులను స్వీకరించి వెంటనే రసీదులు ఇవ్వాలని కలెక్టర్ సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సదస్సులో హెల్ప్ డేస్ రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించి రైతులు భూ సమస్యల దరఖాస్తులను పరిశీలించారు. ఎమ్మార్వో సుజాత మాట్లాడుతూ రెండు రోజులుగా బీర్ పూర్, కోల్వాయి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలకు సంబంధించిన ఆర్జీలు స్వీకరించామని ప్రజలు భూ సమస్యలకు సంబంధించి ఆర్చీలు సమర్పించారని నర్సింహులపల్లి గ్రామంలో కూడా చాలా ఆర్జీలు వచ్చాయని దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, గిరి దావర్ రాహుల్, ధరణి ఆపరేటర్ అభిలాష్, జూనియర్ అసిస్టెంట్ సౌజన్య, శేఖర్, రికార్డు అసిస్టెంట్ ఎండి రఫీ ఉద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరసయ్య రెవెన్యూ సిబ్బంది మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అందే నాణ్యమైన విద్య పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో అందే నాణ్యమైన విద్య పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో బడిబాట కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 10 కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, 7 ఆదర్శ పాఠశాలలు, 361 ప్రాథమిక పాఠశాలలో, 83 అప్పర్ ప్రైమరీ స్కూల్స్, 104 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పరిధిలో విద్యా అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. బడి బాట కార్యక్రమం ద్వారా జూన్ 6 నుంచి జూన్ 19 వరకు ప్రభుత్వ పరిధిలో నడిచే వివిధ రకాల విద్యా సంస్థలో పిల్లలను జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో బడి బాట కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. గత సంవత్సరం బడిబాట కార్యక్రమం ద్వారా 2099 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారని కలెక్టర్ గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నామని తెలిపారు. 10,186 మంది నిరక్షరాస్యులను ఉల్లాస్ కార్యక్రమం కింద రిజిస్ట్రేషన్ చేసి వారికి విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 3 నుంచి 14 సంవత్సరాలు వరకు వయసు ఉన్నవారు తప్పనిసరిగా పాఠశాలల్లో అడ్మిషన్ తీసుకోవాలని, ఆరోగ్య కారణాల వల్ల తీసుకోలేని పక్షంలో ఓపెన్ టెన్త్ పరీక్షలు రాయించాలని అన్నారు. 15 సంవత్సరాల వయసు ఉన్న వారిచే ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరే పిల్లలకు నాణ్యమైన విద్య బోధన అందుతుందని, ప్రభుత్వం ఇటీవల ఖాళీలను సైతం భర్తీ చేసిందని, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా అవసరమైన మౌలిక వస్తువులు కల్పించామని, విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని అన్నారు. స్వశక్తి సహాయక సంఘాల సమావేశాల్లో కూడా బడిబాట గురించి చర్చించాలని కలెక్టర్ సూచించారు. జూన్ 12 న జరిగే సమావేశంలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గత సంవత్సరం హాజర శాతం అధికంగా ఉన్న విద్యార్థుల, మంచి ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ను పాఠశాల ప్రారంభం సందర్భంగా సన్మానించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల లక్ష్యాలు తల్లిదండ్రులకు స్పష్టంగా తెలిసేలా ముందు రోజే తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జడ్పి సిఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, జిసిడివో కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న కోడెలు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరం

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**-తిప్పాపూర్ లోని వేములవాడ రాజన్న గోశాల ను సందర్శించిన ప్రభుత్వ విప్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

ఇటీవల కొన్ని రాజన్న కోడేలు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు గురువారం తిప్పాపూర్ లోని రాజన్న గోశాల ను సందర్శించి కోడెల ఆరోగ్య పరిస్థితిపై పశు వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారుఅనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోడెల మరణల విషయంలో వాకబ్ చేసి రాష్ట్రస్థాయి అధికారులను పంపించడం జరిగిందనీపశుసంవర్ధక శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, ఆలయ ఈవో, సిబ్బందితో పాటు అన్ని విభాగాల అధికారులు గోవులను నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారనీ అన్నారు సీజనల్ వ్యాధులు, వర్షా కాలం రావడంతో అందులో కొన్ని కోడెలకు లంపి స్కిన్ వ్యాధి వచ్చినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు చెప్పారనీ16 మంది



వైద్య సిబ్బంది కోడెలను పర్య వేక్షి స్తున్నారనీవైద్యధికారులు ఇచ్చిన సూచనలతో గోవులకు పచ్చి గడ్డి, ఇతర బలవర్ధకమైన ఆహార పదార్థాలను అందజేయడం జరుగుతుందనీ అన్నారు కోడెల మృతి తనకు బాధ కలిగిందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. త్వరలో సువిశాల స్థలంలో గోశాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని, రాజన్న కోడెల మృతి పై రాజకీయాలు మానుకోవాలని అన్నారు ఆయన వెంట ఆలయ ఈవో వినోద్ రెడ్డి తోపాటు ఆలయ అధికారులు ఉన్నారు.

# అగ్రనేతలే టార్గెట్

**ఒక్కొక్కరుగా నేలకొరుగుతున్న కేంద్ర కమిటీ సభ్యులు**

**ఉధృతమవుతున్న ఆపరేషన్ కగార్**

**నేషనల్ పార్క్ ఏరియా ఎన్ కౌంటర్ మావోయిస్టు అగ్రనేత సుధాకర్ (నార్ సింహచలం ) మృతి**

**ధృవీకరించిన బస్తర్ ఐజి సుందర్ రాజ్**

హుజూరాబాద్ (జమ్మికుంట ఆర్సీ), జూన్ 5 ( ప్రభాతవార్త )

ఆపరేషన్ కగార్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉధృతం చేసాయి. 2026 మార్చి 31 మావోయిస్టుల అంతమే లక్ష్యంగా చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అడుజాడల్లో భద్రతా బలగాలు అడవులను జల్లెడ పడుతున్నాయి. ఈ క్రమంలో వరుస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి. గడిచిన ఎడాదిన్న కాలంలో జరిగిన ఎన్ కౌంటర్లలో సుమారు ఐదు వందల మంది వరకు మావోలను మట్టుపెట్టారు. వీరిలో ఏరియా కమిటీ స్థాయి నుండి డివిజన్ కమిటీ దండకారణ్య స్పెషల్ జోనల్ రాష్ట్ర కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారు..

**టార్గెట్ అగ్రనేతలు**

మావోయిస్టు ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉన్న అగ్రనేతలను కేంద్ర కమిటీ సభ్యులను టార్గెట్ చేస్తు ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతుంది. అగ్రనేతలను హతమార్చితే క్రింది స్థాయి కేడర్ నిస్తేజం అలుముకొని లొంగుబాట్లు అధికంగా ఉంటాయని కొందరు ప్రాణభయంలో ఉద్యమాన్ని వీడి స్వచ్ఛందంగా జన జీవనంలో కలుస్తారనేది కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానం లాగా కనిపిస్తుంది. గడిచిన ఐదు నెలల కాలంలో నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు చలపతి మనోజ్ సుధాకర్ తోపాటు మావోయిస్టు చీప్ నంబాల కేశవరావు మృతిచెందారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక గుడ్డు మరికొందరు నేతలు ఉండటం గమనార్హం.. తాజాగా నేషనల్ పార్క్ ఏరియాలో గురువారం జరిగిన ఎన్ కౌంటర్ లో మావోయిస్టు కేంద్రకమిటి సభ్యుడు టెంట్ లక్ష్మి నర సింహాచలం ఆలియాస్ సుధాకర్ ( 65) మృతిచెందారు. ఇతనిపై కోటి రూపాయల రివార్డు ఉన్నట్లు సమాచారం. ఇతని స్వస్థలం ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రొగడవరం గ్రామం తండ్రి రామకృష్ణ నాయుడు. సుమారు మూడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో అనేక హోదాల్లో పనిచేసి కేంద్రకమిటీ సభ్యుడైయ్యాడు. ప్రస్తుతం ఉన్న కేంద్ర కమిటీ సభ్యుల్లో ఈ సీనియర్ నాయకుడిగా పనిచేస్తున్నాడు. సుధాకర్ ఎన్ కౌంటర్ పై బస్తర్ ఐజీ విడుదల చేసిన ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు. నేషనల్ పార్క్ ఏరియాలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడు పాపారావుతోపాటు మరికొందరు సభ్యులు ఉన్నట్లు నిఘావర్గాలకు సమాచారం అందిందని ఈ క్రమంలో వారినే లక్షంగా చేసుకొని డిఆర్జీ ఎస్టీఎఫ్ కొబ్రా సంయుక్త బలగాలు నేషనల్ పార్క్ ఏరియాలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయని అన్నారు. మావోల స్థావరాన్ని గుర్తించిన భద్రతా బలగాలు వారిపై కాల్పులు జరిపారని ఈ కాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ మృతిచెందాడని ఘటన ప్రాంతంలో మావోయిస్టు ఆయుధాలు ఇతర సామాగ్రి లభ్యంఅయ్యాయని తప్పించుకున్న మావోల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు. కాగా ఈ ఎన్ కౌంటర్ పై బిన్న కథనాలు వినిపిస్తున్నాయి...? ఎదురుకాల్పులు జరిగితే కేంద్ర కమిటీ సభ్యుడు ఒక్కరే ఎలా చనిపోతారని ఆయనకు ఉన్న భద్రతా వలయంలో ఎవ్వరికీ ఎమి కాకుండా ఉంటుందా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి..

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుగురువారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూఅభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు .పనులలో భాగంగా జి పి బిల్డింగ్స్ అంగన్వాడి బిల్డింగ్స్ స్కూల్ టాయిలెట్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మరియు సబ్ సెంటర్లు పనులపై వేగవంతంగా పనులు చేయాలని అధికారులతో ఆదేశించారు .జిల్లాలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పని దానికి కేటాయించిన సమయాల్లో పూర్తిచేసి రోజువారిగా రిపోర్టు తయారు చేయాలని అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ రఘువరన్ ఈ ఈ పి ఆర్ లక్ష్మణ్ రావు. పిడి హౌసింగ్ ప్రసాద్ ఎంపీడీవోలు ఎంపీలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**ఏఐఎఫ్ డి ఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్ సావిత్రి**

*జూన్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని హనుమకొండ ఇన్చార్జి డిఈఓ మధుసూదన్ కి అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్ సావిత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 12వ తేదీన పాఠశాలలు పున: ప్రారంభం కాబోతున్న సందర్భంగా పాఠశాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని వారన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు, మంచినీటి వసతి, బెంచీలు, మరియు శిథిలావస్థలో ఉన్న భవనాలను మరమ్మత్తు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపించకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అట్లాగే సకాలంలో యూనిఫార్మ్ పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందజేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ టీచింగ్ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజు, శశిధర్, అరుణ్, కార్తీక్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఓరుగల్లులో భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ప్రాంతవర్క్ షాప్

*జూన్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

భారత్ వికాస్ పరిషత్ ప్రాంత వర్క్ షాప్ ఈనెల 8వ తేదీన (ఆదివారం) హనుమకొండ నయీమ్ నగర్ లోని వాగ్దేవి కళాశాల సెమినార్ హాల్ లో నిర్వహించనున్నట్లు బివిపి ఓరుగల్లు శాఖ అధ్యక్ష కార్యదర్శులు డా.డి.సుధీర్ కుమార్, కె.సత్యనారాయణలు తెలిపారు. బివిపి ఓరుగల్లు శాఖ జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం రాత్రి హంటర్ రోడ్ లోని భారత్ వికాస్ పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో వారు



మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 బివిపి శాఖల నుండి సుమారు 100 మందికి పైగా ఈ వర్క్ షాప్ కు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బివిపి రాష్ట్ర బాధ్యులు నాగ శేఖర్ గుప్తా,శివరామకృష్ణ తో పాటు రీజనల్ బాధ్యులు పాల్గొని భారత్ వికాస్ పరిషత్ ఆశయాలు,లక్ష్యాలను వివరించి,అవగాహన కల్పిస్తారన్నారు. బివిపి చరిత్రలోనే మొదటిసారి వర్క్ షాప్ వరంగల్ లో నిర్వహించటంపట్ల బివిపి బాధ్యులు చంచల్ అగర్వాల్, సి.హెచ్.సంజీవ వివేకానంద ప్రసాద్, సంతోష్ రెడ్డి రామానుజ స్వామి, ప్రవీణ్ కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# పరకాల ముఖచిత్రం పై.... శిథిల డ్రైనేజీ గాయాలు ! !!

**పూడుకుపోయి ఏండ్లు...**

**వాటికి లేదు మరమ్మతు**

*( పరకాల ప్రభాత వార్త)*

పరకాల పురపాలక సంఘం పరిధిలోని పట్టణంలోని శిథిల డ్రైనేజీల గాయాలు ప్రజలను అవస్థల పాలు చేస్తున్నాయి. పరకాల పట్టణముఖ చిత్రంపై గాయాలు కలిగిస్తున్నాయి. పరకాల గ్రామపంచాయతీ స్థాయిలో నల్లాలు ఏర్పాటు అనంతరం నిర్మించిన సైడు కాల్వలు అవి. ఆనాటి ఆ డ్రైనేజీలు శిథిలమై కొన్ని కూలిపోయాయి. మరికొన్ని పూడుకుపోవడంతో చూస్తే ప్రస్తుత పురపాలకుల పారిశుధ్యం తీరును సాక్షాత్కరిస్తోందని పట్టణ ప్రజలు ధీదరించుకుంటున్నారు. అసలే వర్షాకాలం, సీజనల్ వ్యాధులు చుట్టుముట్టి మనుషులను మట్టి కరిపించే కాలమిదని పలువురు అంటున్నారు. దీనికి తోడు దేశంలో మరోమారు కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణం ఇది. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ కరోనా బారిన పడకుండా ఉండాలని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు. అయినా పరకాలలో మాత్రం గుంతల మయంగా మారిన డ్రైనేజీలలోనే మురికి నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతున్నా దోమలు రాజ్యమేలుతున్నా పురపాలకులకు మాత్రం మెలుకువ రావడం లేదని జనం తీవ్రంగా విమర్శిస్తున్నారు. పట్టణంలోని రహదారులన్నింటిలోనూ ఇరువైపుల డ్రైనేజీలు కూలిపోయి,పూడుకుపోయిన దృశ్యాలే దర్శనమిస్తుంటాయి. పురపాలక సంఘంగా ఆవిర్భవించి ఎదిగిన పరకాలలో తొలుత డ్రైనేజీ వ్యవస్థకు ప్రాధాన్యతనివ్వాల్సి ఉండగా ఇప్పటివరకు సైడ్ కాల్వల ఊసే లేదని పురజనులు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాలలో కొత్తగా వేసిన సిసి రోడ్లలో సైడ్ కాల్వలు నిర్మాణమే లేదని ప్రజలు చెబుతున్నారు. పట్టణంలో ఏ వీధి, ఏ కాలనీ చూసినా వర్షపు నీటి బురద గుంటలే దర్శనమిస్తూ స్వాగతిస్తుండడం పరకాల సుందరీకరణకు ప్రతిరూపంగా సాక్షాత్కరిస్తాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, పురపాలకులు డ్రైనేజీల నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకత తప్పనిసరి అని పలువురు అంటున్నారు.



# జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**-- 170 మందికి హైదరాబాద్‌లో శస్త్రచికిత్సలు**

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:*

జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ల రెండో విడత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. హుజురాబాద్ మండలంలోని సింగాపూర్, తుమ్మనపల్లి, కాట్రపల్లి, కందుగుల గ్రామాలలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 800 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 175 మందికి కంటి చికిత్స అవసరమని గుర్తించారు. వీరిలో కంటి శుక్లాలు, చిన్నచిన్న కురుపులు, గడ్డలు ఉన్న 170 మందిని ఎంపిక చేసి వారిని శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్‌కు తరలించారు. జయన్న ఫౌండేషన్ వ్యవసాయక అధ్యక్షుడు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు జరిగాయి. ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి రోగులను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమాన్ని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గుడిపాటి సరిత వాహనం ముందు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ.... జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించడమే కాకుండా, రోగులకు భోజన సదుపాయం కూడా కల్పిస్తామని తెలియజేశారు. త్వరలోనే హుజూరాబాద్ నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఉచిత కంటి శిబిరాలు నిర్వహించి ప్రజలకు కంటిచూపు ప్రసాదించే కార్యక్రమాన్ని చేపడతామని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఇలాంటి ఉచిత కంటి శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ చీకటి బతుకుల్లో వెలుగు నింపుకోవాలని జయపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. కాగా మొదటి వైద్య శిబిరంలో భాగంగా 3,000 మందికి పరీక్షలు నిర్వహించి, 500 మందికి పైగా ఆపరేషన్లు చేశామని, మిగతా వారికి కంటికి సంబంధించిన చుక్కల మందు పంపిణీ చేశామని జయపాల్ రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత కంటి పరీక్షల పట్ల గ్రామ ప్రజలు జయన్న ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు.



# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అగమ్యగోచరం!!

**ఇచ్చిన హామీలు గాలికి!!**

**మాయమాటలతో పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్!!**

**మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి**

*పరకాల జూన్ 5 (ప్రభాత వార్త)*

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కాలం గడిచినా కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నీటి మూటలుగా మిగిలిపోయాయని రాష్ట్రంలో ఇంత తక్కువ కాలంలో ప్రభుత్వం పైన వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో తీవ్ర స్థాయిలో విమర్శించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపైన మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపితగా పేరు పొందిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు 10 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించినప్పుడు ప్రజలు ఎక్కడ కూడా వ్యతిరేకత చూపించలేదని ఎక్కడ చూసినా అభివృద్ధి చూపించాడని ఆయన పేర్కొన్నారు. కేవలం కాంగ్రెస్‌ప్రభుత్వం అధికార దాహం కోసం గతంలో అనేక పార్టీల పనిచేసి ఉచిత పథకాలను ప్రజలకు ఊరిస్తూ ఉచిత ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు 420 హామీలు ఇప్పటికీ అమలు చేయలేదని ఆయన విమర్శించారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని రైతు భరోసా పథకంగా మార్పు చేస్తూ ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 7500 ఎక్కడ వేశారో చెప్పాలనిమాఫీ చేయలేదని ఏ పథకం చూసిన అమలుకు నోచుకోలేదని అన్నారు. ఒకటి కాదు రెండు కాదు కొన్ని వందల హామీలు గత ఎన్నికల్లో అధికార దాహం కోసం తెలంగాణ ప్రజలను వంచించి మెడలు వంచి మోసం చేసిన



ఘనకార్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. ఈ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పరిస్థితి ఉందని అందుకే భయపడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేకపోతున్నారని ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో, గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తూ రైతులకు మద్దతు ధర ధాన్యం కొనుగోలు కేంద్రాలు వరి ధాన్యం బోకస్ గా మారిందని విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వచ్చి మోసం జరుగుతుందని ఈ విషయం బిఆర్ఎస్ పార్టీ పదేపదే ఆరోపణ చేసిన కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని రైతులు కూడా ఈ ప్రభుత్వం పైన తీవ్ర వ్యతిరేకతను చూపిస్తున్నారని రాబోయే రోజుల్లో ఈ పార్టీకి శంకరగిరి మాన్యాలు తప్పవని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ నిరంతరం రాష్ట్ర ప్రజల కోసం రైతాంగం కోసం పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజలు ఇప్పటికైనా గుర్తుపెట్టుకుని ఈ ప్రభుత్వాన్ని తొందరగా ఇంటికి సగనంపాలని పిలుపునిచ్చారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

**-- కళాశాల ప్రిన్సిపాల్ డా. రమేష్**

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

ప్రకృతి, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ అన్నారు. కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం ప్రకృతి పర్యావరణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచ ఐక్యరాజ్య సమితి ఈ సంవత్సరాన్ని " ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ " సంవత్సరంగా నిర్ణయించారని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలన్నారు. ప్రకృతి పర్యావరణం పైనే మానవ మనుగడ నెలకొందన్నారు. పర్యావరణ సమతుల్యం లోపిస్తుండడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని, పర్యావరణాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్. ఓదెలు కుమార్, సైన్స్ విభాగాల అధ్యాపకులు డా. కె. గణేష్, సి. రాజ్ కుమార్, వి. కిరణ్ కుమార్, మమత, సాయికుమార్, అరుణ్, రాజ్, రమేష్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభం

కమలాపూర్, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నేటి నుండి ప్రారంభం కానున్నదని మండల విద్యాశాఖాధికారి కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించబడతాయని, గ్రామసభల్లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు, సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, విలేజ్ ఆర్గనైజర్లు, విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్లు, విద్యావేత్తలు, పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. గ్రామసభల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యకత, విద్యార్థుల ఆర్థిక పరిస్థితులు వంటి అంశాలపై చర్చించబడుతుందని, అదే విధంగా గ్రామంలోని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు గ్రామసభకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అందరూ కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తారని తెలిపారు.

## భూ భారతి సదస్సులో దళిత కాలనీ వాసుల ఫిర్యాదు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

300 కుటుంబాల ఇండ్ల స్థలాల పట్టా భూమి అక్రమ పట్టాకు గురైందని, వెంటనే తమ సమస్యను పరిష్కరించాలని గురువారం దళిత కాలనీ వాసులు తనుగుల గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి సదస్సులో రెవెన్యూ అధికారులకు తనుగుల దళిత కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దళిత కాలనీ వాసులు మాట్లాడుతూ తమకు గ్రామ శివారులో సర్వే నెంబర్ 169/ఏ లో 2.31 గుంటల ఇండ్ల స్థలాల పట్టా భూమి కలదని, దానిని తమ గ్రామానికి చెందిన నిమ్మకాయల నర్సయ్య తండ్రి మల్లయ్య అక్రమ పత్రాలను సృష్టించి గ్రామ పంచాయతీ ధృవీకరణ పత్రం ఆధారంతో ధరణిలో అక్రమ పట్టా చేసుకున్నాడని తెలిపారు. ధరణితో మా దళిత కుటుంబాల బ్రతుకులు దరిద్రంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తాము గత మూడు సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ పట్టా చేసుకున్న నిమ్మకాయల నర్సయ్య తండ్రి మల్లయ్య పేరును భూ రికార్డుల నుంచి తొలగించి, తిరిగి తమ దళిత కాలనీ పేరు మీద పట్టా మార్పిడి చేయాలని వేడుకున్నారు.

# విద్య ద్వారానే మనిషికి గుర్తింపు

## -- సిఐ టి. కరుణాకర్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

విద్య ద్వారానే ప్రతి మనిషికి గుర్తింపు లభిస్తుందని హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని సిటి సెంటర్ ఫంక్షన్ హాల్ లో హుజురాబాద్ ముస్లిం వెల్ఫేర్ కిద్మత్ సొసైటీ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చదువులో మంచి ప్రతిభ కనబరిచిన పిల్లలను ప్రోత్సహించడానికి ముందుకు వచ్చిన సొసైటి ఆలోచనలను అభినందించాలని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచిస్తారని, కానీ వారు ఏం చేస్తున్నారో... ఈ మార్గాన ప్రయాణిస్తున్నారో చూసుకోవలసిన బాధ్యత ఉందన్నారు. పిల్లలను కొంత వరకే గారాబం చేయాలని, ఎక్కువ గారాభం చేయడం వల్ల తమ కుటుంబానికే కాకుండా సమాజానికి కూడా చెడు చేసేవారుగా మారిపోతారని అన్నారు. పిల్లలు సెల్ ఫోన్ లకు దూరంగా సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలని, సోషల్ మీడియా వల్ల పిల్లల దృష్టి చదువు పై నుండి ఇతర మార్గాలపై దృష్టి మరలుతుందని, దానివల్ల వారి భవిష్యత్తు పాడవుతుందని అన్నారు. మంచిని ప్రోత్సహించడానికి ముందుకు వచ్చిన సొసైటీని ఇతరులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు చదువుకునే సమయంలో అండగా ఉండడం వారి భవిష్యత్తుకు అది బంగారు బాటలు వేస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక చెట్టు నాటాలని, పర్యావరణానికి అది మేలు చేస్తుందని అన్నారు. స్వచ్ఛ హుజురాబాద్ గా హుజురాబాద్ పట్టణం తయారు కావాలంటే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సహకరించాలని అన్నారు. ఎంఈఓ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లిం పిల్లల్లో ఉన్నత చదువులు చదవడానికి ముఖ్యంగా బాలికలను పై చదువులు చదివించడానికి ప్రోత్సహించాలని, దీనికి ముస్లిం పెద్దలు ముందుకు రావాలని అన్నారు. సొసైటి అధ్యక్షులు ఎండి. గఫార్ మాట్లాడుతూ ముస్లింలలో ఉన్న నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించడానికి, వితంతువులను ఆదుకోవడానికి, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు సైతం చేయూతనివ్వడానికి సొసైటీని స్థాపించి నడుపుతున్నట్లు తెలిపారు. సొసైటి మార్గదర్శకుడు రిటైర్డ్ ఎమ్మార్వో కరీం మాట్లాడుతూ ముస్లింలలోని చదువుకున్న యువకులు, మేధావులు కలిసి ఈ సొసైటీని స్థాపించామని, నిరుపేదలకు అండగా ఉండడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. వేసవిలో పిల్లలను సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచడానికి వారిలో విజ్ఞానాన్ని పెంచడానికి స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ ఇప్పించినట్లు తెలిపారు. పట్టణంలోని వివిధ పాఠశాలల్లో కళాశాలలో ఎంట్రన్స్ లో ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు ఆయన అన్నారు. పట్టణంలోని పలు పాఠశాలల్లో పదవ తరగతి ఇంటర్ ఎంట్రన్స్ లలో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ, పలు పాఠశాలల కళాశాలల కరస్పాండెంట్లు, ముస్లిం మత పెద్దలు, కార్యదర్శి హఫిజ్, అబ్దుల్ షాహీం, ఉపాధ్యక్షులు మొహమ్మద్ హబీబ్, ముఖ్య సలహాదారులు మహమ్మద్ అజ్మతుల్లా ఖాన్, ఎండి. సలీం, అహ్మద్ ఖాన్, ఎండి. యూసఫ్ ఖాన్, సయ్యద్ మునీరొద్దీన్, కమిటి సభ్యులు యాసిన్ ఖాన్, ఎండి. ఆఫ్సర్, ఎండి. ఆరిఫ్, ఎండి. ఏజాస్, ఎండి. ముస్తాక్, ఎండి. ఇస్మాయిల్, సయ్యద్ సలీం, ఎండి. ఖదీర్, ఎండి. కరీం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేసిన ఎంపిడిఓ



వీర్నపల్లి ప్రభాత వార్త:

వీర్నపల్లి గ్రామంలో గురువారం రోజు ఎంపిడిఓ వాజీద్ స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశారాజు కుమార్,దార్ల తిరుపతి లతో కలసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు కార్యదర్శి తిరుపతి, ఫీల్డ్ అస్టెంట్ రాజు, తదితరులు ఉన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అక్రమాలు

## -- అంబాల గ్రామస్థుల నిరసన



కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అక్రమాలపై నిరసన తెలియజేశారు. గ్రామస్థులు కుక్కల చిరంజీవి, బోయిని జానకి, పురుగుల మందు డబ్బాలతో " భూ భారతి " కార్యక్రమంలో ఆందోళనకు దిగి తమ ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు ఇళ్లు కేటాయించకుండా ఇతరులకు ఇచ్చారని ఆరోపించారు. గ్రామస్థులు తమకు న్యాయం కావాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, స్థానిక నాయకుల ప్రభావం వల్లే ఇది జరుగుతోందని వాపోయారు. ఇందిరమ్మ పథకం ద్వారా నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్థులు తమ నిరసన ద్వారా తమకు జరుగుతున్న అన్యాయంపై స్పందించాలని కోరారు. నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలని, అక్రమాలను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన సందర్భంగా గ్రామస్థులు తమ నిరాశ, ఆవేదనను వ్యక్తం చేశారు.

# వీర్నపల్లి మండల క్రికెట్ జట్టుకు టీం జెర్సీ టీషర్ట్ ల అందజేత

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండల కేంద్రానికి చెందిన సీనియర్ క్రీడా కారులు మాడుగుల చందు గ్రామీణ క్రీడాకారులను ప్రోచహిస్తూ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీలో ప్రతిభ చూపించిన సత్తి శ్రీ। టీం కి టీమ్ జెర్సీ టీషర్ధులను అందించారు ఇ సందర్భంగా సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు మడుగుల చెందు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను గుర్తించి ప్రోత్సాహం అందిస్తే వారు మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకుంటారని అన్నారు, ఎప్పుడైనా సరే క్రీడాకారులకు తన సహాయ సహకారాలు ఉంటాయని చెప్పుకొచ్చారు,తమకు టీషర్ట్స్ ఇచ్చిన మడుగుల చెందును క్రీడాకారులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు

# రెవెన్యూ సదస్సులకు రైతుల స్పందన

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ప్రభుత్వం ద్వారా గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుకు రైతులు స్పందిస్తున్నారు. మండలములోని గాలిపెల్లి, జంగంరెడ్డిపల్లె గ్రామాల్లో గురువారం సదస్సు నిర్వహించగా రైతులు వారి సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు రైతులకు తెలిపారు. చాలా కాలంగా పెండింగ్ లో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రైతులు ఆశా భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫారూక్,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ కళాశాలలే వేదిక అని డీఐఈఓ శ్రీనివాస్ పేర్కొన్నారు.ఇల్లంతకుంట కళాశాల ఆధ్వర్యంలో అనంతారం గ్రామంలో గురువారం అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ కళాశాలల్లో చేరాలని కోరారు.నాణ్యమైన ఉచిత విద్యాసౌకర్యాల గురించి వివరించారు. ఇంటర్మీడియట్ లో వచ్చిన ఉత్తీర్ణత గూర్చి పిల్లలకు వివరించారు.అధ్యాపక బృందం పాల్గొని గ్రామంలో ఇంటింటికి సందర్శించి ఇంటర్మీడియట్ లో ప్రవేశాల కోసం నేరుగా విద్యార్థులను నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవరాజం,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# భూ భారతితోనే భూ సమస్యల పరిస్కారం

వీర్నపల్లి ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టి అమలుపారుస్తున్న భూ భారతి కార్యక్రమనికి ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని గ్రామాలలో ఎక్కడకుడా సమస్యలు లేకుండా ప్రజలు తమ భూములకు సంబందించిన సమస్యలను అర్జీలు దరఖాస్తుల రూపేణా సంబంధిత సేవ కౌంటర్ల వద్ద అందించడం జరిగిందని గురువారం రోజు వీర్నపల్లి రైతు వేదికలో నిర్వహించిన రెవిన్యూ సదస్సును ఉద్దేశించి ఇంచార్జి ఎమ్మార్వో ముక్తార్ పాషా అన్నారు ఇట్టి రెవిన్యూ సదస్సులో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్, వీర్నపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, ఏ ఎం సి డైరెక్టర్ పెడతానపెల్లి చంద్రమోళి, సీనియర్ నాయకులు జోగుల కాంతయ్య రెవిన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది బాబు ఉన్నారు

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

నేడు జరిగే రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు కార్యక్రమం విజయవంతం చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారి రవళి పిలుపునిచ్చారు.మండలంలోని వల్లంపట్ల రైతు వేదికలో ఉదయం 8.30 గంటలకు కార్యక్రమం ప్రారంభ మోతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, ఆయిల్ పామ్ కంపెనీ వారు పాల్గొంటారన్నారు. రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానాన్ని మరియు సందేహాలను నివృత్తి చేసుకోగలరని కోరారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరు.ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోని రైతులు రేపు తప్పని సరి నమోదు చేసుకోగలరని తెలిపారు.